




నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

రంగారెడ్డి
వికారాబాద్
మేడ్చల్

ఆదివారం 7 సెప్టెంబర్ 2025 పేజీలు 11


## రికార్డులను బద్దలు కొట్టిన
# బాలాపూర్ గణేశ్ లడ్డూ

- “35 లక్షలకు కైవసం చేసుకున్న లింగాల దశరథ్ గౌడ్”
- “భక్తజనం.. దండాలతో దాటిపోతున్న బాలాపూర్ గణేశ్”
- “బై బై బాలాపూర్ గణేశా.... మళ్లీ ఏడాది వరాలతో రావయ్య”






బాలాపూర్ మేజర్ న్యూస్(సెప్టెంబర్ 06): ప్రపంచ ప్రసిద్ధిగాంచిన బాలాపూర్ వినాయకుడి లడ్డు ఈ సంవత్సరం రికార్డు బ్రేక్ చేసింది, గత సంవత్సరం 30.01 లక్షలు పలికిన లడ్డు ఈసారి అనూహ్యంగా 35 లక్షలకు కర్మన్ ఘాట్ కుచెందిన లింగాల దశరథ్ గౌడ్ కైవసం చేసుకున్నారు. ఒకప్పుడు వందల రూపాయలలో పలికిన లడ్డు 35 లక్షలకు వేలంలో పోవడం ఒక రికార్డు. ప్రతి ఏడాది ప్రపంచ దృష్టిని ఆకర్షించి ప్రసిద్ధిగాంచిన బాలాపూర్ మరొకసారి చరిత్రలో తనకంటూ ఒక పేజీని సృష్టించుకుంది. మిగతా 2లో

#### మహిళలు తమకు నచ్చిన రంగాల్లో
## నైపుణ్యాన్ని పెంచుకొని ఆర్థికంగా ఎదగాలి...

- రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్
- ఎస్సీ కార్పొరేషన్ ఆధ్వర్యంలో మహిళలకు కుట్టు మిషన్ల పంపిణీ



**వికారాబాద్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 6):** మహిళలు తమకు నచ్చిన రంగాల్లో తమ నైపుణ్యాన్ని పెంచుకొని ఆర్థికంగా ఎదగాలని శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎస్సీ కార్పొరేషన్ సహకారంతో స్ఫూర్తి గ్రామీణ అభివృద్ధి సంస్థ వారి సౌజన్యంతో ఉచిత శిక్షణ పూర్తి చేసుకున్న ఎస్సీ మహిళకు ఉచిత కుట్టుమిషన్లు, సర్టిఫికెట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సభాపతి మహిళను ఉద్దేశించి మాట్లాడుతూ... మిగతా 3లో




### చేవెళ్లలో అడిషనల్ జూనియర్ సివిల్ కోర్టు ప్రారంభం




చేవెళ్ల, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 06): ప్రజలకు సత్వర న్యాయసేవలను మరింత అందుబాటులోకి తీసుకువచ్చేందుకు చేవెళ్లలో అడిషనల్ జూనియర్ సివిల్ కోర్టును ప్రారంభించారు. మిగతా 2లో

### శిలాఫలకానికే పరిమితమైన అంబేద్కర్ భవనం

-అంబేద్కర్ భవన నిర్మాణం ఇంకెన్నాళ్లు? -కేవీపీస్, ప్రజాసంఘాల డిమాండ్



3 లో

#### పేదల సొంతింటి కల నెరవేరస్తున్న ఘనత
## కాంగ్రెస్ ప్రభుత్వానిది

ఇందిరమ్మ ఇళ్లను ప్రారంభించిన మంత్రులు పొంగులేటి, జూపల్లి కృష్ణారావు,వాకిట శ్రీహరి




నందిగామ, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 06):పేదలకిచ్చిన హామీలను నెరవేరుస్తూ పేదల సొంతింటి కలను నెరవేరుస్తున్న ఘనత ముఖ్యమంతి ఎనుముల రేవంత్‌రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వానిదని తెలంగాణ గృహ నిర్మాణ, రెవెన్యూ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, మత్స్యశాఖ మంత్రి వాకిట శ్రీహరిలు స్పష్టం చేశారు. రాష్ట్రాన్ని సంక్షోభం నుండి సంక్షేమం వైపు.. విధ్వంసం నుండి వికాసం వైపు నడిపిస్తున్నామని వారు పేర్కొన్నారు. మిగతా 2లో

### ఏకదంతుడి ఆశీస్సులు
### ప్రజలందరిపై ఉండాలి : ఎంపీ ఈటల రాజేందర్



**శామీర్ పేట, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 06):**
ఏకదంతుడి ఆశీస్సులు ప్రజ లం దరిపై ఉండాలని మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్ అన్నారు. శని వారం మేడ్చల్ జిల్లా తూము కుంట మున్సిపాలిటీ పరిధిలోని దేవరయంజాల్ లో హనుమాన్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయకుని దర్శించి, ప్రత్యేక పూజలు చేసి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ,70 వసంతాలుగా హనుమాన్ యూత్ ఆధ్వ ర్యంలో వినాయక ఉత్సవాలు జరుపుకోవడం ఎంతో సంతోషకరమని అన్నారు. మిగతా 3లో

## రికార్డులను బద్దలు కొట్టిన

# బాలాపూర్ గణేశ్ లడ్డూ



**మొదటిపేజీ తరువాయి...** గత తొమ్మిది రోజులుగా భక్తిశ్రద్ధలతో పూజలందుకున్న బొజ్జ గణపయ్య శనివారం వేకువజామునే మహా పండితులు తొలి పూజలు చేసి స్వామివారిని భక్తి పాటలతో, భజనలతో భజింత్రిలతో బాలపూర్ గ్రామంలో పుర వీధులలోనీ దర్శనమిచ్చి బాలాపూర్ ప్రజల భక్తుల దండాలతో ఊరేగింపుల్లో బొడ్రాయి వద్దకు బాలాపూర్ గణేష్ ఉత్సవ సమితి తీసుకొచ్చారు. గత ఏడాది లడ్డు విజేత కొలన్ శంకర్ రెడ్డి దంపతులను కమిటీ సభ్యులు శాలువాతో ఘనంగా సత్కరించారు.ఆ దేవదేవ ప్రసాదానికి ఎదురుచూసే లడ్డు వేలం ప్రక్రియ ఉత్సవ కమిటీ సభ్యులు లడ్డు వేలం ప్రారంభించారు. మొదటగా లడ్డు వేలం కమిటీ తరపున రూ.1116 తో వంగేటి లక్ష్మారెడ్డి ప్రారంభించగా ఏడుగురు పోటీలో పాల్గొని చివరగా సామ ప్రణీత్ రెడ్డి, లింగాల దశరథ గౌడ్ ఇద్దరి మధ్య హెూరాహెూరి గా సాగుతూ ఈ వేలం పాటలో రికార్డు బద్దలు కొట్టి 35 లక్షలకు ప్రముఖ రియల్ ఎస్టేట్ వ్యాపారవేత, అయ్యప్ప స్వామి ఆలయ డైరెక్టర్ లింగాల దశరథ గౌడ్ బాలాపూర్ గణనాథుని లడ్డును కైవసం చేసుకున్నారు. మొత్తం 35 లక్షల డబ్బులు అందరి సమక్షంలో బాలపూర్ ఉత్సవ సమితి సభ్యులందరికీ అందజేశారు. అనంతరం లడ్డు దక్కించుకున్న దశరథ గౌడు మాట్లాడుతూ... తాను గత ఐదు సంవత్సరాలుగా వేలం పాటలో పాల్గొంటున్నానని ఈసారి ఆ విఘ్నేశ్వరుడి దయ వల్ల నవరాత్రులు భక్తిశ్రద్ధలతో పూజలు అందుకున్న ప్రసాదం (లడ్డు) దక్కిందని పులకరిస్తూ ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ రాష్ట్ర విద్యా శాఖ మంత్రి స్థానిక శాసన సభ్యురాలు పట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డి, మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి, మాజీ జెడ్పిటిసి తీగల అనిత హరినాథ్ రెడ్డి, విహెచ్పి ప్రధాన కార్యదర్శి శశిధర్, దైవజ్ఞ శర్మ, యెల్మెటి అమరేందర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్లు, ఉత్సవ కమిటి సభ్యులు, భక్తజనం అధిక సంఖ్యలో తదితరులు పాల్గొన్నారు.

# మాజీ సర్పంచ్‌గా ముసిలయ్య సేవలు చిరస్మరణీయం

★నర్సప్పగూడ మాజీ సర్పంచ్ ముసిలయ్య వర్ధంతి సభలో ఎమ్మెల్సీ నవీన్‌కుమార్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్



నందిగామ, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 06):నిస్వార్థ సేవలతో నర్సప్పగూడ గ్రామాభివృద్ధికి అహర్నిషలు కృషిచేసిన మాజీ సర్పంచ్ గోవిందు ముసిలయ్య సేవలు చిరమస్మరణీయమని ఉమ్మడి మహబూబ ్నగర్ శాసనమండలిసభ్యులు నగారకుంట నవీన్‌కుమార్‌రెడ్డి, షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్‌లు కొనియాడారు. ప్రజలకిచ్చిన మాట తప్పని నేతగా ప్రత్యేక గుర్తింపుపొందిన ఆయన సుదీర్ఘకాలం రాజకీయాల్లో కొనసాగి పేదలకు అండగా నిలిచారని వారు గుర్తుచేశారు. నందిగామ మండలం నర్సప్పగూడ గ్రామంలో మాజీ సర్పంచ్ దివంగత గోవిందు ముసిలయ్య వర్ధంతి కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్సీ నవీన్‌కుమార్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్‌లు ముఖ్య అతిధులుగా హాజరై ముసిలయ్య విగ్రహానికి పూలమాలలు వేసి, పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ముసిలయ్య సేవలను వారు వివరించారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లాపరిషత్ మాజీ వైస్ చైర్మన్ ఈట గణేష్, మండలంలోని వివిధ గ్రామాల మాజీ సర్పంచ్‌లు, నాయకులు గోవిందు అశోక్, జెట్ట కుమార్, జిల్లెల్ల వెంకట్ రెడ్డి, కడంపల్లి శ్రీనివాస్ గౌడ్, ఎమ్మె సత్యనారాయణ, ఎం.విఠల్, జెకె నర్సింహులు, చేగూరు పిఏసిఎస్ చైర్మన్ గొర్లపల్లి అశోక్, నాయకులు బి. సుదర్శన్ గౌడ్, గోవిందు యాదయ్య, గోవింద్ శేఖర్, కాట్నా శేఖర్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే శంకర్ అన్న ఇచ్చిన హామీని నెరవేర్చిన ఇందిరమ్మ ఇళ్లు

**- గత ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ గెలిస్తే అప్పుడే నిరుపేదకుటుంబానికి ఇళ్లు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు**

**- ఇచ్చిన హామీని నెరవేర్చిన ఘనత మన ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ ఎమ్మెల్యే శంకర్ కు దక్కిందని మాంగ్యా నాయక్**

జిల్లేడు- చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( సెప్టెంబరు:5): మండల పరిధిలోని దర్మాతండా గ్రామపంచాయతీ కి సంబంధించిన లబ్ధిదారులు సోనిబాయి, రమావతు ఇంటి స్లాబ్ పనులు శుక్రవారం నాడు పూజలు చేశారు.%జ%. ఈ స్లాబ్ కు ప్రత్యేక పూజలు మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు చందునయక్ చేశారు. చంధునాయక్ మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా పాలించిన బి ఆర్ ఎస్ ప్రభుత్వం రాష్ట్రంలో ఏ ఒక్క ఇల్లు కూడా మంజూరీ చేయలేదని ఆయన గుర్తచేశారు. ప్రస్తుతం మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పథకాలలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు చేపట్టారు అని ఆయన అన్నారు. మన రాష్ట్ర ఆదేశాల మేరకు మన ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ ఎమ్మెల్యే శంకరన్న పట్టుదలతో ఏ ఒక్క నిరుపేద కుటుంబం ఉండకూడదని ఎమ్మెల్యే శంకర్ తెలిపారని చందునాయక్ తెలిపారు. ఆయా తాండాలలో ఇంకా నిరుపేదలు ఉన్నారని వారికి కూడా ఇళ్లు



మంజూరు చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో శంకర్, యాదగిరి, రాములు, రమేశ్, కిశాన్, లక్ష్మణ్, హనుమంతు, భాస్కర్, ఆయా ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు పాల్గొన్నారు.

## చేవెళ్లలో అడిషనల్ జూనియర్ సివిల్ కోర్టు ప్రారంభం

**మొదటిపేజీ తరువాయి...** ఈమేరకు శనివారం చేవెళ్ల మండల పరిషత్ ఆవరణలో నూతనంగా ఏర్పాటు చేసిన భవనంలో చేవెళ్ల అడిషన్ జూనియర్ సివిల్ కోర్టును తెలంగాణ రాష్ట్ర హై కోర్టు న్యాయమూర్తి అభినంద్ కుమార్ షేవిలి, రంగారెడ్డి జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి కర్ణకుమార్‌తో కలిసి ఘనంగా ప్రారంభించారు. కోర్టు ఆవరణ భవనంలో న్యాయమూర్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పలువురు న్యాయవాధులు ప్రధాన న్యాయమూర్తులను ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో జిల్లా అధనపు న్యాయమూర్తి ప్రదీప్‌నాయక్, చేవెళ్ల సీనియర్ సివిల్ జడ్జీ దశరథ రామయ్య, జూనియర్ జడ్జి వినోద్‌కుమార్ ఉపాధ్యాయ, చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య, చేవెళ్ల బార్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీనివాస్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి మహేష్‌గౌడ్, చేవెళ్ల న్యాయవాధులు, ప్రజాప్రతినిధులు, కోర్టు అధికారులు పాల్గొన్నారు. కొత్త కోర్టు ప్రారంభం వల్ల స్థానిక ప్రజలకు త్వరితగతిన న్యాయం అందుతుందని హాజరైన ప్రజలు అభిప్రాయపడ్డారు.

### పేదల సొంతింటి కల నెరవేరస్తున్న ఘనత

# కాంగ్రెస్ ప్రభుత్వానిది

**మొదటిపేజీ తరువాయి...** నందిగామ మండలం అప్పారెడ్డి గూడలో శనివారం షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో జరిగిన ఇందిరమ్మ ఇండ్ల నూతన గృహప్రవేశ కార్యక్రమాలను మంత్రులు లాంఛనంగా ప్రారంభించారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు దుస్తులు పెట్టి వారితో ముఖాముఖి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం అప్పుల ఊబిలోకి కూరుకు పోయిన పేదవారికి సన్న బియ్యం ఇచ్చామన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు మూడు విడతలుగా ఇస్తామన్నారు. పట్టుదల, కార్యదర్శతకు కష్టపడి పని చేసే మంచి నాయకుడు వీర్లపల్లి శంకర్ దొరకడం అదృష్టంగా భావించాలన్నారు. రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ బిఆర్ఎస్ కుటుంబ పాలనలో రాష్ట్రం ఆగం, ఆగం చేశారనీ, కాలేశ్వరం పేరుతో కమిషన్లు కాజేసి రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసి ఆగం చేశారని, ప్రజాస్వామ్యాన్ని పాతర వేశారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ దేశానికి శ్రీరామరక్ష అని అన్నారు. రాష్ట్ర మత్స్య శాఖ మంత్రి వాకిట శ్రీహరి మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా పేదల కోసం సన్న బియ్యం పంపిణీ విజయవంతంగా అమలు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ చంద్ర రెడ్డి, ఎమ్మార్వో సైదులు, ఎంపీడీవో సుమతి, ఎంపీఓ తేజ నాయక్ ,మాజీ ఎంపీపీ ప్రియాంక శివ శంకర్ గౌడ్, మాజీ జెడ్పిటిసి తాంద్ర విశాల శ్రవణ్ రెడ్డి, ఆయా శాఖల అధికారులు, కాంగ్రెస్ శ్రేణులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లేడు గ్రామంలో లడ్డు వేలం



జిల్లేడు- చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( సెప్టెంబరు: 6): మండల పరిధిలోని జిల్లేడు గ్రామములో జై బోలో గణేష్ మహరాజ్ కీ జై అంటూ గణనాథుని నిమజ్జనం చేస్తున్నారు. గ్రామంలో నీ యువ క్రాంతి యూత్ ఆధ్వర్యంలో 11 రోజులుగా ఘనంగా పూజలు నిర్వహించారు. లడ్డు వేలం పాటలో గ్రామ యువ నాయకులు బెక్కము శశిధర్ 42. వేల రూపాయలకు లడ్డు దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు పెద్ద ఎత్తున పాల్గొ న్నారు.

## ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో రికార్డ్ స్థాయిలో లడ్డు వేలం

**- లడ్డు వేలం పాటలో 1 లక్ష.20. వెలతో దక్కించుకున్న ఆకారపు సుభాస్**




జిల్లేడు- చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( సెప్టెంబరు:6): మండల కేంద్రము లోని ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో శనివారం నాడు గణనాథుని నిమజ్జనం కార్యక్రమంలో భాగంగా లడ్డు వేలం పాట పాడిన నిర్వాహకులు ఆ వేలం పాటలో 1. లక్ష 20 వేలకు దక్కించుకున్న ఆకారపు సుభాస్ ,2 వ లడ్డు వేలం పాటలో 11 వేలకు దక్కించుకున్న ఆకారపు యాదగిరి. అనంతరము గణనాథుని నిమజ్జనం కార్యక్రమం జరిపారు.

# శిలాఫలకానికే పరిమితమైన అంబేద్కర్ భవనం

- అంబేద్కర్ భవన నిర్మాణం ఇంకెన్నాళ్లు?
- కెవీపీస్, ప్రజాసంఘాల డిమాండ్



**యాలాల మేజర్ న్యూస్:(సెప్టెంబర్ 06)** మండల కేంద్రంలో అంబేద్కర్ భవనకు శంకుస్థాపన చేసిన శిలాఫలకం ముందు నిరసన వ్యక్తం చేయడం చేశారు,ఈ సందర్భంగా కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మల్కయ్య,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు యు.బుగ్గప్ప మాట్లాడుతూ... గత బీఆర్ఎస్ ప్రభుత్వం మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి 2022 సంవత్సరంలో యాలాల మండల కేంద్రంలో ఎసి సంక్షేమ శాఖ నుండి 50 లక్షల రూపాయలు నిధులతో మంజూరైనవి.అదేవిధంగా తాండూర్ నియోజక వర్గానికి సంబంధించిన కోటి రూపాయల నిధులతో అంబేద్కర్ భవనం మంజూరు చేశారు,తాండూర్ నియోజకవర్గం సంబంధించిన అంబేద్కర్ భవనం నిర్మాణం ప్రారంభించారు.పూర్తికావస్తుంది.కానీ ఇప్పటివరకు ఈ యాలాల మండలానికి 50 లక్షలు నిధులుతో మంజూరు అయినా అంబేద్కర్ భవనాన్ని నిర్మాణం ప్రారంభించలేక శంకుస్థాపన చేసి శిలాఫలకానికి పరిమితమైంది కొంతమంది నాయకులు అంబేద్కర్ భవనాన్ని నిర్మాణం కాకుండా పరోక్షంగా అడ్డుకుంటున్నారని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. యాలాల మండల కేంద్రం లో సర్వేనెంబర్ 220,విస్తీర్ణం 1:05 గుంటల భూమి ప్రభుత్వం అంబేద్కర్ భవనం కోసం కేటాయించడం జరిగింది.ఇప్పటికైనా తాండూరు శాసనసభ్యులు బుయ్యని మనోహర్ రెడ్డి అంబేద్కర్ భవనం నిర్మాణం వెంటనే పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ లక్ష్మప్ప,మలిగేరి నర్సిములు, సందగాళ్ల శ్రీనివాస్,జోగు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఏకదంతుడి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి : ఎంపీ ఈటల రాజేందర్

*మొదటిపేజీ తరువాయి...* వారికి భగవంతుడు మరింత ఉత్సాహాన్ని ఇవ్వాలని కోరుకుంటున్నాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా బిజెపి అధ్యక్షులు బుద్ధి శ్రీనివాస్, మాజీ ఎంపీపీ చంద్రశేఖర్ యాదవ్, మాజీ సర్పంచ్ ఇ. శ్రీనివాస్ ముదిరాజ్, మున్సిపాలిటీ బీజేపీ అధ్యక్షులు నరసింహారెడ్డి, హనుమాన్ యూత్ సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## మహిళలు తమకు నచ్చిన రంగాల్లో నైపుణ్యాన్ని పెంచుకొని ఆర్థికంగా ఎదిగాలి...

*మొదటిపేజీ తరువాయి...*

రాష్ట్ర ప్రభుత్వం మహిళా సాధికారత నిమిత్తం వివిధ రంగాల్లో మహిళల ఆర్థిక అభివృద్ధికి తోడ్పాటునందిస్తుందన్నారు. వికారాబాద్ జిల్లా కేంద్రంలో 35 మంది మహిళలకు 90 రోజుల పాటు కుట్టు మిషన్ లో శిక్షణ ఇచ్చి సర్టిఫికెట్ లు పంపిణీ చేయడం సంతోషదాయకమన్నారు. కుట్టుమిషన్ల శిక్షణ పొందిన మహిళలు తమ కుటుంబాలకు ఆర్థిక తోడ్పడుకు ఎంతగానో దోహద పడుతుందన్నారు. కుట్టు మిషన్ లో నైపుణ్య శిక్షణ పొందిన మహిళల ఆర్థిక అభివృద్ధికి వివిధ సంస్థల్లో ఉపాధి అవకాశాలు కల్పించే బాధ్యతను ఎస్సీ కార్పొరేషన్ అధికారులు తీసుకోవాలని ఆయన సూచించారు. చదువుతోపాటు మహిళల్లో ఉపాధి కల్పనకు గాను ఉచిత నైపుణ్య శిక్షణలను ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు. నైపుణ్య శిక్షణలను సద్వినియోగం చేసుకొని గ్రామీణ ప్రాంత యువతను కూడా ప్రోత్సహించాలని ఆయన సూచించారు. గ్రామీణ ప్రాంతాల కుటుంబాలు ఆర్థికంగా నిలదొక్కుకునే విధంగా మరిన్ని ఉచిత శిక్షణ కేంద్రాలను నిర్వహించేందుకు తన వంతు సహకారం అందిస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఎం.సుధీర్, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ బాబు మోజెస్, ఆర్టిఏ సభ్యులు జాఫర్, స్ఫూర్తి గ్రామీణ అభివృద్ధి సంస్థ ప్రధాన కార్యదర్శి వేణుగోపాల్ రెడ్డి, టెక్నికల్ ట్రైనింగ్ ఇంచార్జ్ ప్రసన్నలు తదితరులు పాల్గొన్నారు.

## లడ్డు వేలంలో 1,11,000 వేల రూపాయలకు కైవసం చేసుకున్న యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి....



దోమ, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 06):11 రోజుల గణపతి ప్రసాదం లడ్డూని దోమ మండల పరిధిలో ని శివరెడ్డిపల్లి గ్రామంలోని లడ్డు వేలం పాటలో 1,11,000 శివరెడ్డిపల్లి గ్రామంలోని లడ్డు వేలం పాటలో 1,11,000 వేల రూపాయలకు యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి కైవసం చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నరేందర్ రెడ్డి,ఉపసర్పంచ్ చేన్నయ్య,అర్జున్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి,రామ్ రెడ్డి, సత్యనారాయణ,గ్రామపెద్దలు, యువకులు పాల్గొన్నారు.

## ఎల్లమ్మ ఆలయ ఆవరణలో అన్నదానం



కొడంగల్, మేజర్‌న్యూస్ (సెప్టెంబరు 6): కొడంగల్ మండలంలోని ఉడిమేశ్వరం గ్రామంలోని ఎల్లమ్మ ఆలయ ఆవరణలో శనివారం అన్నదానం నిర్వహించారు. ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నందారం ప్రశాంత్ హాజరయ్యారు. ప్రతీ ఒక్కరూ దైవ చింతన అలవర్చుకోవడంతో మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ కౌన్సిలర్ శంకర్‌నాయక్, కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు కుమ్మరి శ్రీనివాస్, లక్ష్మప్ప, సయ్యద్ పాష, మహేశ్, అప్సర్, నర్సప్ప, జనార్ధన్, సాయప్ప తదితరులు పాల్గొన్నారు.

## రెండు ద్విచక్ర వాహనాలు ఢీ- వ్యక్తి మృతి



**మేడ్చల్,మేజర్ న్యూస్ - (సెప్టెంబర్ 6):** మేడ్చల్ జిల్లా ఎల్లంపేట మున్సిపాలిటీ పరిధిలోని డబిల్‌పూర్-నూతనకల్ రహదారిపై శుక్రవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో మైసిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన పెయ్యల ప్రభాకర్ (45) దుర్మరణం పాలయ్యాడు.మృతుడు మేడ్చల్ కలెక్టరేట్‌లో విధులు ముగించుకుని ఇంటికి వెళ్తున్న ప్రభాకర్ బైక్‌ను ఎదురుగా వేగంగా వచ్చిన మరో ద్విచక్రవాహనం ఢీకొనడంతో తీవ్ర గాయాలు అయ్యాయి. వెంటనే లక్ష్మక్కపల్లి ఆర్‌వీయం ఆసుపత్రికి తరలించినా, రాత్రి 11 గంటల సమయంలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతుడికి భార్య, ముగ్గురు కుమారులు ఉన్నారు. అంత్యక్రియలకు కలెక్టరేట్ తోటి ఉద్యోగులు, గ్రామస్తులు పెద్ద ఎత్తున హాజరై ఆయనకు తుది వీడ్కోలు పలికారు. ఈ ఘటనపై మేడ్చల్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## ముసాయిదా ఓటరు, పోలింగ్ బూత్‌ల జాబితా విడుదల



**కొడంగల్, మేజర్‌న్యూస్ (సెప్టెంబరు 6):**
ముసాయిదా ఓటర్లు, పోలింగ్ బూత్‌ల జాబితాను శనివారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో ఉషశ్రీ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వార్డుల వారీగా ప్రతీ గ్రామ పంచాయతీ, ఎంపీడీవో కార్యాలయంలో నోటీసు బోర్డుపై ప్రచురించి ప్రజలకు అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. ఓటరు జాబితా, పోలింగ్ బూత్‌లపై అభ్యంతరాలు ఉంటే ఈ నెల 6 నుంచి 8 లోపు తెలియజేయాలన్నారు. 8వ తేదిన మధ్యాహ్నం 2 గంటలకు స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపరిండెంట్ బాలకృష్ణరెడ్డి, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## కేసారం వినాయకుడి లడ్డును రూ.153100 వేలం పాటలో దక్కించుకున్న ఏడు కొండల గ్రూప్ సభ్యులు.....



**చేవెళ్ల, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 06):** చేవెళ్ల మున్సిపల్ పరిధిలోని గ్రామం లో హనుమాన్ గణేష్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయకుడి లడ్డునును వేలం పాటలో రూ.153100 ఏడుకొండల గ్రూప్ సభ్యులు దక్కించుకున్నారు. ఏడుకొండల గ్రూప్‌లో కాసుల అంజన్ గౌడ్,కాసుల మహేష్ గుడ్,కాసుల సువాస్ గౌడ్,బక్కని హరికృష్ణ, కాసుల వినయ్ గౌడ్, కాసుల అరుణ్ గౌడ్, కాసుల దివాకర్ గౌడ్, పీసరి భరత్ రెడ్డిలు ఉన్నారు. కమిటీ నిర్వాహకులు గ్రూప్ సభ్యులకు లడ్డు ప్రసాదాన్ని అందజేశారు.

## ఓటర్ల తుది జాబితా విడుదల...

**దౌల్తాబాద్, మేజర్ న్యూస్(సెప్టెంబర్ 06) :**
దౌల్తాబాద్ మండల పరిధిలోని వివిధ గ్రామాల వారిగా ఓటర్ల తుది జాబితా విడుదలైనట్లు ఎంపీడీవో శ్రీనివాస్ తెలిపారు. మొత్తం మండలంలోని 14ఎంపిటిసిలు ఒక జడ్పీటీసీ స్థానాలకు ఎన్నికల తుది జాబితా విడుదల అయినట్లు తెలిపారు.మండలంలోని మొత్తం ఓటర్లు 40977 ఉండగా అందులో పురుషులు 20953 మంది ఉండగా స్త్రీలు 20019మంది ఉన్నట్లు తుది జాబితా విడుదల చేసినట్లు తెలిపారు.

## సైబరాబాద్ కమీషనర్ శామీర్‌పేట్ చెరువులో

# వినాయక నిమజ్జన ఏర్పాట్ల పరిశీలన

### ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులకు సూచనలు

**షామిర్ పేట,మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 6):**
సైబరాబాద్ పోలీసు కమిషనర్ అవినాష్ మోహంతి ఐపీఎస్ శనివారం సాయంత్రం శామీర్‌పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని శామీర్‌పేట్ చెరువులో 11వ రోజు వినాయక నిమజ్జన ఏర్పాట్లను సమీక్షించారు. నిమజ్జన కార్యక్రమాలు సజావుగా, ఎటువంటి అంతరాయం లేకుండా పూర్తయ్యేలా అన్ని శాఖల అధికారులకు తగిన సూచనలు చేశారు. కమీషనర్ చెరువులో ఏర్పాటు చేసిన రెండు నిమ్మజ్జన కేంద్రాల వద్ద బందోబస్తు ఏర్పాట్లను ప్రత్యక్షంగా పరిశీలించి అవసరమైన సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో కీసర ఆర్డీఓ ఉపేందర్ రెడ్డి,ఎమ్మార్వో యాదగిరి రెడ్డి, మున్సిపల్ కమిషనర్ జ్యోతి,భాగ్యనగర్ ఉత్సవ కమిటీ సభ్యుడు రవీందర్ గౌడ్, డీసీపీ మేడ్చల్ కోటి రెడ్డి , డీసీపీ వెంకటేశ్వర్లు, ఏసీపీ బాల గంగిరెడ్డి, వెంకట్ రెడ్డి, ఇన్‌స్పెక్టర్లు శ్రీనాథ్, గురువయ్య, మధు సూదన్, రాజు తదితర పోలీసులు పాల్గొన్నారు.







# కోలాహలంగా గణేశ్ యాత్ర

## జైజై గణేశా... బైబై గణేశ్ అంటూ సాగిన నిమజ్జన యాత్రలు




భీమ్ సేన ఆధ్వర్యంలో గణేష్ నిమజ్జనం



జైత్వారంలో విజేత యూత్ అసోసియేషన్ సభ్యులతో శోభయాత్ర



కొత్తూరులో గణేష్ శోభయాత్ర

కందుకూరు, మేజర్ న్యూస్ ( సెప్టెంబర్ 06): గణేష్ నవరాత్రులు ప్రత్యేక పూజలు అందు కున్న గణ నాయకుని గణేష్ శోభయాత్ర కోలా హాలంగా సాగింది. శని వారం మండ లంలోని పలు గ్రామాలలో గణేష్ నిమజ్జన కార్యక్రమాలు ప్రశాంత వాతావ రణంలో ఆట పాటలు, యువతి యువకులు నృత్యాలు జైజై గణేషా....బైబై గణేషా నినాదాలో సాగుతూ వినాయకుని గంగమ్మకు ఒడికి చేర్చారు.

★కొత్తూరులో భీంసేనా యూత్ ఆధ్వర్యంలో వినాయక నిమజ్జనం అంత్యంత వైభవంగా నిర్వహించారు. అంతకు ముందు లడ్డూ వేలంలో పెరుమల్ల యాదయ్య 30 వేలకు లడ్డూ కైవసం చేసుకున్నారు. కార్యక్రమంలో యూత్ అధ్యక్షులు లకుమల్ల వవన్, మాజీ సర్పంచ్‌లు బండి నర్సింహ, పల్లె కృష్ణ గౌడ్, నాయకులు మండల కృష్ణ, సాతూరి అశోక్, కర్నాటి ప్రభాకర్ గౌడ్, బుషపోగు నవీన్,పల్లె సతీష్, శేఖర్‌రెడ్డి, సభ్యులు ఏముల మహేష్, సాతూరి వినోద్,పాశం శ్రీను, వెంకటేష్, రాజేందర్, నర్సింగ్ రావు, రాజుకుమార్, నవీన్,శ్రీకాంత్,ఎం. జంగయ్య, ఆనంద్,అజయ్, జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

★బాబు జగ్జీవన్ రామ్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణేష్ శోభయాత్ర వైభవంగా నిర్వహించారు.వినాయక ప్రసాదం అందుగుల శివకృష్ణ 36 వేల దక్కించుకున్నారు.కార్యక్రమంలో బుషపోగు నవీన్, నవీన్,రాజ్‌కుమార్,శ్రీకాంత్, రమేష్,శ్రీకాంత్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

★జైత్వారంలో విజేత యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గణ నాథుని శోభా యాత్ర వైభవంగా నిర్వహించారు.

# అంగన్‌వాడీ యూనియన్ ప్రాజెక్టు నూతన కమిటీ ఎన్నిక

చేవెళ్ల, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 06)ః తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సీఐటీయూ చేవెళ్ల ప్రాజెక్టు కమిటీ సమావేశం శనివారం చేవెళ్ల పట్టణ కేంద్రంలో నిర్వహించారు. అనంతరం చేవెళ్ల నూతన ప్రాజెక్టు కమిటీని ఎన్నుకున్నారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఎన్.రాజు, అంగన్‌వాడీ యూనియన్ జిల్లా కార్యదర్శి కవిత హాజరై మాట్లాడుతూ....తెలంగాణ రాష్ట్రంలో అంగన్‌వాడీ టీచర్లకు రోజురోజుకు పనిభారం విపరీతంగా పెరిగిందని పనిభారం వల్ల అంగన్‌వాడీ టీచర్లు అనారోగ్యాల పాలవుతున్నారని అయినా ప్రభుత్వం వారికి పనిభారాన్ని తగ్గించడం లేదన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్‌వాడీ టీచర్ల శ్రమను గుర్తించకుండా గత 20,30 సంవత్సరాల నుంచి ఐసీడీఎస్‌లో పనిచేస్తున్న అంగన్‌వాడీ టీచర్ల శ్రమను గుర్తించాలని డిమాండ్ చేశారు. ఐసీడీఎస్‌ను బలోపేతం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల బడ్జెట్‌లో తగిన నిధులు కేటాయించాలన్నారు. అంగన్‌వాడీ యూనియన్ చేవెళ్ల ప్రాజెక్టు కమిటీ అధ్యక్షురాలుగా తుప్పరి లక్ష్మి, ప్రధాన కార్యదర్శిగా పట్లోళ్ల స్వప్న, కోశాధికారిగా



మున్నూర్ ఉమారాణి, ఉపాధ్యక్షురాలుగా రాధా, ప్రవీణ, పద్మరాణి, ప్రేమలత, సహాయ కార్యదర్శులుగా కవిత, సరస్వతి, భూదేవి 20మందిని ప్రాజెక్టు కమిటీ సభ్యులుగా ఎన్నుకోవడం జరిగింది. ఈకార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్, చేవెళ్ల ప్రాజెక్టు, సెక్టార్స్, అంగన్‌వాడీ టీచర్స్ తదితరులు ఉన్నారు.

# మృతుడి కుటుంబానికి ఏఎమ్‌సి మాజీ చైర్మన్, విజయడైరీ చైర్మన్‌ల ఆర్థిక సహాయం



మాడ్గుల, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 06): మాడ్గుల మండలం కొల్కులపల్లి గ్రామానికి చెందిన రెడ్డమోని పాండు గతకొంత కాలంగా అనారోగ్యంతో బాదపడుతూ శనివారం తెల్లవారుజామున మృతిచెందాడు. ఈమేరకు విషయం తెలుసుకున్న మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు, ఆమనగల్లు వ్యవసాయ మార్కెట్‌కమిటి మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డి, మాడ్గుల విజయడైరీ చైర్మన్ బొజ్జ సాయిరెడ్డిలు స్థానిక కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్ నాయకులతో కలిసి పాండు మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మృతుడి కుటుంబీకులను ఓదార్చి తక్షణ సహాయంగా ఏఎమ్‌సి మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డి 3వేల రూపాయలు, విజయడైరీ చైర్మన్ బొజ్జ సాయిరెడ్డి 3వేల రూపాయల ఆర్థిక సహా యాన్ని పాండు కుటుం బీకులకు అంద జేశారు. ఈ సందర్భంగా పాండు కుటుంబాన్ని ప్రభుత్వ పరంగా ఆదుకునేలా కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతో కృషిచేస్తామని భరోసా నిచ్చారు. బికెఆర్, సాయిరెడ్డిల వెంట కొల్కులపల్లి మాజీ కోఆప్షన్ సభ్యులు మారంపల్లి సోమయ్య, నాయకులు బై యాదయ్య, కొత్త మల్లయ్య, యూత్ కాంగ్రెస్ నాయకులు జెనిగెల దుర్గాప్రసాద్ యాదవ్, గ్రామస్థులు ఉన్నారు.



# బీజేపీ సీనియర్ నాయకుడికి కన్నీటి వీడ్కోలు



మహేశ్వరం, మేజర్‌న్యూస్ ( సెప్టెంబర్ 06): భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు మహేశ్వరం మండలం తుమ్మలూరు గ్రామానికి చెందిన అక్కెరి యాదయ్య గుండెపోటుతో మరణించారు. శనివారం ఆయన అంత్యక్రియలు తుమ్మలూరు గ్రామంలో నిర్వహించారు. అంత్యక్రియలకు బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యులు బస్వ పాపయ్యగౌడ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందెల శ్రీరాములు యాదవ్, రంగారెడ్డి జిల్లా మాజీ అధ్యక్షులు బొక్క నర్సింహరెడ్డి, రాష్ట్ర ఎస్సీమోర్చ నాయకులు కొప్పు భాష, జిల్లా ప్రధానకార్యదర్శి మిద్దె సుదర్శన్‌రెడ్డి,జిల్లా కార్యదర్శి ఆయిల యాదయ్య గౌడ్, మాధవ చారీ, సుదర్శన్ యావ్, దేశ్యనాయక్, మాజీ ఎంపీటీసీ మద్ది రామ్‌రెడ్డి, మదన్‌మోహన్ గుప్త,మండల పార్టీ అధ్యక్షులు యాదీష్,శ్రవణ్, శివ, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని బౌతిక కాయంపై బీజేపీ కండువా కప్పి పూలమాలతో నివాళ్లర్పించారు. వారి కుటుంబాన్ని ఓదార్చి ప్రగాడ సానుభూతి తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..30 సంవత్సరాలుగా పార్టీకోసం అహర్నిషలు పని చేసిన నాయకుని కోల్పోవడం పార్టీ తీవ్ర నష్టం కలిగించిందని, పార్టీలో అంచెలంచెలుగా ఎదగిన నాయకుడు యాదయ్య ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థించారు.

# మంద కృష్ణ మాదిగ సభను విజయవంతం చేయాలి

## ఎంఆర్‌పీఎస్ నాయకుల పిలుపు



కందుకూరు, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 06): ఈ నెల 8న ఎంఆర్‌పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ సభను విజయవంతం చేయాలలని ఎంఆర్‌పీఎస్ నాయకులు పిలుపు నిచ్చారు. శనివారం మండల కేంద్రంలో ముఖ్యనాయకులు సమావేశంలో మాట్లాడుతూ...కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలలో వృద్యాప్య పెన్షన్లు 2 వేల నుండి 4 వేలకు, దివ్యాంగుల 4 వేల నుండి 6 వేల పెంచుతామని కాలం వెళ్లతీస్తున్నారని, వారికి మద్దతుగా ఈ నెల 8న కందుకూరు మండల కేంద్రంలోని టంకరిరామ్‌రెడ్డిపంక్షన్ హాల్లో మంద కృష్ణ మాదిగ వస్తున్నారని అట్టి సభను విజయవంత చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు రావుగల్ల బాబు, మాజీ సర్పంచ్‌లు మంద సాయిలు,చిర్ర సాయిలు, మస్కు బాబు, మాజీ ఎంపీటీసీ కె.జంగయ్య, ఎంఎస్‌పీ అధ్యక్షులు జి.జంగయ్య, ఎంఆర్‌పీఎస్ మండల అధ్యక్షులు మల్లేపల్లి కృష్ణ, సీనియర్ నాయకులు అందుగుల కృష్ణ, గుండ్రపల్లి కృష్ణ, కె.నర్సింహ తదిదరులు పాల్గొన్నారు.

# వికలాంగుల పెన్షన్ 6వేలకు పెంచాలి



కొందుర్గు, మేజర్‌న్యూస్(సెప్టెంబర్ 6): వికలాంగుల పెన్షన్‌ను 6వేల రూపాయలకు పెంచాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రంగారెడ్డి జిల్లా ఇంఛార్జి రాగళ్ల ఉపేందర్ డిమాండ్ చేశారు. శనివారం కొందుర్గు మండల పరిధిలోని పర్వతాపూర్, ఉమ్మెంత్యాల, సోమారంపాడ్, చెరుకుపల్లి, చిన్న ఎల్కిచర్ల, శ్రీరంగాపూర్ గ్రామాల్లో పెన్షన్ దారులతో సమావేశాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపేందర్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వికలాంగులకు 6వేల ఫించన్ ఇస్తున్నారని, తెలంగాణ లో మాత్రం వికలాంగులకు 6వేల ఫించన్, వృద్దులు, వితంతువులకు, ఒంటరి మహిళలకు, అన్నిరకాల చేయూత ఫించన్లను 4వేలకు పెంచుతామని, ఇంత వరకు పెంచకుండానే పాత విధానం లోనే ఫించన్లు ఇస్తున్నారని అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 20 నెలలు గడిచినా, ఇంత వరకు ఫించన్‌దారులకు ఒక్క రూపాయి కూడా పెంచలేదని, ఫించన్ దారులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మోసం చేస్తున్నారని ఆరోపించారు. ఫించన్‌దారుల పక్షాన పోరాటం చేయడానికి ఎంఆర్పీఎస్ వ్యవస్థాపకులు, పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఈ నెల 8వ తేదీన షాద్‌నగర్‌కు వస్తున్నారని, కార్యక్రమానికి కొందుర్గు మండలం నుంచి ఫించన్‌దారులు పెద్ద ఎత్తున హాజరు కావాలని ఆయన కోరారు. ఆయా కార్యక్రమాల్లో కొందుర్గు ఎమ్మార్పీఎస్ మండలాధ్యక్షులు ఆనంద్, భీమయ్య, రాంచంద్రయ్య, యాదయ్య, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

# “గురువులు సమాజానికి వెలుగులు నింపే మహనీయులు”

● మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ ● దమ్మాయిగూడలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు ఘనంగా

● గణేష్ మండపాల సందర్శనలోనూ ప్రజలతో కలిసిన ఎంపీ



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 06):**

“గురువులు సమాజానికి వెలుగులు నింపే మహనీయులు” అని మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ అన్నారు. దమ్మాయి గూడలో ఉపాధ్యాయ దినోత్స వాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథి ఎంపీ ఈటల రాజేందర్‌తో కలసి బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏనుగు సుదర్శన్ రెడ్డి, మేడ్చల్ రూరల్ జిల్లా బీజేపీ అధ్యక్షుడు బుద్ధి శ్రీనివాస్ పాల్గొన్నారు. దమ్మాయిగూడ, నాగారం సీనియర్ సిటిజన్ అసోసియేషన్ అధ్యక్షులు కృష్ణ స్వామి, సభ్యులు ఘన స్వాగతం పలికి వారిని సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఎంపీ ఈటల రాజేందర్ మాట్లాడుతూ –

“సెప్టెంబర్ 5న డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకుంటూ విద్యా ప్రాధాన్యతను స్మరించుకోవడం మనందరికీ గర్వకారణం. అజ్ఞానాన్ని తొలగించి విజ్ఞానాన్ని ప్రసాదించే గురువులు సమాజానికి వెలుగులు నింపే మహనీయులు. భారతదేశం విశ్వగురువుగా వెలసిన చరిత్ర కలిగి ఉంది. ఉపాధ్యాయ వృత్తికి సమున్నత స్థానం కల్పించడం లో డాక్టర్ రాధాకృష్ణన్ కీలక పాత్ర పోషించారు” అని అన్నారు. అలాగే ఆయన మాట్లాడుతూ – డాక్టర్ రాధాకృష్ణన్ ప్రజ్ఞాశాలి, తత్వవేత్త, విద్యావేత్త, రాజనీతిజ్ఞు డిగా దేశానికి ఆదర్శంగా నిలిచారని గుర్తుచేశారు. 1952–62 మధ్య ఉప రాష్ట్రపతిగా, 1962–67 మధ్య రాష్ట్రపతిగా విశిష్టమైన సేవలందించిన ఆయన పుట్టిన రోజును ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకోవడం భారతదేశాని కి గర్వకారణమని అన్నారు. తదనంతరం ఎంపీ ఈటల రాజేందర్ దమ్మాయిగూడ పరిధిలోని శశాంక్ ఎంక్లేవ్, ఖుషి గార్డెన్ తదితర కాలనీలలో గణేష్ మండపాల ను సందర్శించారు. కాలనీవాసులు ఘన స్వాగతం పలికి సన్మానం చేశారు.

ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు గాలి సంపత్ యాదవ్, తోట నరేష్ పటేల్, డొంకెన రవీందర్ గౌడ్, పుణ్యరాజు, సీనియర్ సిటిజన్ అసోసియేషన్ అధ్యక్షులు కృష్ణస్వామి మరి యు కమిటీ సభ్యులు, జవహర్ నగర్ ఈస్ట్ & వెస్ట్ బిజెపి అధ్యక్షులు జోగారావు, కమల్, జిల్లా ఓబిసి మోర్చా అధ్యక్షులు మహేందర్ యాదవ్, బిలకంటి ధర్మేం దర్, గోవర్ధన్ రెడ్డి, తడక కృష్ణ, మున్సిపల్ కాయదర్శి ముత్తయ్య, అరుల్, నాయక్, సన్నీ, రాయుడు, కృష్ణ కిషోర్ తదితరులు. ఉపాధ్యాయులు, కాలనీవాసులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నిత్య యోగ సాధనతో సంపూర్ణ ఆరోగ్యం

- పోచారం మున్సిపల్ మాజీ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి

అన్నోజిగూడలో వన్ మంత్ర యోగ, వెల్నెస్ అకాడమీ ప్రారంభం



**ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 06)** : నిత్య యోగ సాధనతో సంపూర్ణ ఆరోగ్యం సిద్ధిస్తుందని పోచారం మున్సిపాలిటీ మాజీ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి అన్నారు. పోచారం మున్సిపాలిటీ పరిధి అన్నోజిగూడ సాయి నగర్ కాలనీలో యోగా గురువు రమ్య చక్రవర్తి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వన్ మంత్ర యోగా వెల్నెస్ అకాడమీని శుక్రవారం మాజీ చైర్మన్ కొండల్ రెడ్డి పాల్గొని ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ యోగాతో ఆరోగ్యంతో పాటు మంచి శారీరక దృఢత్వం పెంపొ ందించు కోవచ్చునని అన్నారు. యోగాతోనే ఆరోగ్య రక్షణ సాధ్యమని, వన్ మంత్ర యోగా కేంద్రాన్ని గురువురమ్య చక్రవర్తి ప్రజలకు అందుబాటులోకి తీసుకరావడం హర్షనీయమని అన్నారు. అంతకు ముందు యోగా గురువు రమ్య చక్రవర్తి మాట్లాడుతూ తన సోషల్ మీడియా గ్రూపులలో 300 మంది టీచర్లుతో పాటు 3వేల మంది ట్రైనీలు పనిచేస్తున్నా రని, తను చేస్తున్న సేవకు గాను సైవా సంస్థ వారిచే సౌత్ ఇండియన్ ఉమెన్స్ ఎచివర్స్ అవార్డు అందు కోవడం జరిగిందని గుర్తు చేశారు. ఇప్పుడు ప్రత్యేక్షంగా జాతీయ అంత ర్జాతీయ స్థాయిలో వర్క్ షాపులు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. యోగా కేంద్రంలో పికోడ్, పిసిఓఎస్, థైరాయిడ్, మైగ్రేన్, సైనసిటిస్, బరువు తగ్గడం, హార్మోన్ల సమతూల్యత, వంధ్యత్వం, మధుమేహం, నిద్రలేమి, అస్తమా, మలబద్దకం, ఒత్తిడి, గర్భధారణ యోగా, లామేజ్ టెక్నిక్, ఉబకాయం వంటి ఎన్నో వ్యాదులకు ఇక్కడ పరిష్కారం దొరుకుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సంతోష్ ఆత్రం, తిరుమల రావు, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌తోటే అభివృద్ధి సాధ్యం



ఎస్ఎస్సి సప్లై కింద మంజూరైన సిసి రోడ్డు పనులను ప్రారంభించిన మార్కెట్ కమిటీ చైర్మన్, మాజీ సర్పంచ్ విజయలక్ష్మి

● గల్లి గల్లికి సిసి రోడ్లు

● మండల కేంద్రాన్ని రాష్ట్రంలోనే ఆదర్శంగా తీర్చిదిద్దుతాం

● మార్కెట్ కమిటీ చైర్మన్ అంజయ్య

**కోటపల్లి మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 06):**

సమస్యలు లేని మండల కేంద్రాంగ తీర్చి దిద్దడంలో భాగంగా పారిశుద్ధ్య సమస్యను పరిష్కరించడంతో పాటు గల్లి గల్లికి సిసి రోడ్లను వేసి మంచినీటి సమస్యను తీర్చడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని కోటపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ అంజయ్య అన్నారు. కోట్ పల్లి మండల కేంద్రంలో తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి చొరవతో ఎస్సీ సబ్ ప్లాన్ కింద 55 లక్షల నిధులతో ఎస్సీ కాలనీలో సిసి రోడ్ల నిర్మాణ పనులను కోట్ పల్లి మాజీ సర్పంచ్ నక్కల విజయ లక్ష్మితో కలిసి ప్రారంభించారు.

55 లక్షలతో కాలనీలోని ప్రతి గల్లీలో సిసి రోడ్లను నిర్మాణం చేయడం జరిగిందన్నారు. గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఆమెలో భాగంగా పేదోడికి ఇందిరమ్మ ఇండ్లను అందించి పనులను ప్రారంభించడం జరిగిందన్నారు. రైతు రుణమాఫీ ఇవ్వడంతో పాటు పేదలకు రేషన్ కార్డులను కూడా అందించా మన్నారు.

దశలవారీగా ఎన్నికల్లో ఇచ్చిన హామీలను పూర్తి చేస్తామని తెలిపారు. గ్రామాలను అభివృద్ధి చేయడంతో పాటు ప్రతి పేదోడికి నేనున్నాను అంటూ భరోసా ఇచ్చే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు జ్ఞానేశ్వర్, మాజీ ఉపసర్పంచ్ రియాజ్, శివానందం, మాజీ మత్స్య శాఖ సంఘం అధ్యక్షులు నక్కల బందప్ప బందయ్య ,సీనియర్ నాయకులు చిత్ర శేఖర్, యువ నాయకులు దినేష్, వార్డు సభ్యులు చాకలి రమేష్, పెద్దెల్లి నర్సింలు, బండి నరసింహులు కాంగ్రెస్ పార్టీ నాయకులు, అభిమానులు ఉన్నారు.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా ఉపాధ్యాయులకు సన్మానం..

● లయన్స్ అధ్యక్షులు శరన్ బసప్ప



**తాండూర్ రూరల్, మేజర్ న్యూస్(సెప్టెంబర్ 6):** సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగా ఉపాధ్యాయ దినోత్సవాన్ని తాండూరు మండల పరిధిలోని జినుగుర్తి ప్రాథమిక పాఠశాలలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకొని లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రధానోపాధ్యాయులు నాగప్ప, ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానించారు. లయన్స్ క్లబ్ అధ్యక్షులు శరణ్ బసప్ప మాట్లాడు తూ.... తల్లిదండ్రుల తర్వాత ఉపాధ్యాయుల దగ్గరనే చిన్న పిల్లల జీవితం కొనసాగుతుందని నేటి బాలలే రేపటి పౌరులని వివిధ హెూదాలలో ఉండే విధంగా తీర్చిదిద్దే వారే ఉపాధ్యాయులు అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో లైన్స్ క్లబ్ జిల్లా చైర్మన్ పి.బసవరాజ్, జిల్లా క్యాబినెట్ సెక్రటరీ సల్లా దామోదర్, లయన్స్ క్లబ్ తాండూర్ ట్రెజర్ గౌరీ శంకర్, ఉపాధ్యాయులు జయశ్రీ, స్వప్న కుమారి, భాగ్యశ్రీ, భాను ప్రకాష్, నరసింహులు గ్రామ పెద్దలు, ఏఏపీసి చైర్మన్ తుల్జమ్మ, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## యంనంపేట్ మాజీ వార్డు సభ్యుడు పోలగోని అంజయ్య గౌడ్ అనారోగ్యంతో మృతి



**ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 06) :** పోచారం మున్సిపాలిటీ పరిధి యంనంపేట్ గ్రామ మాజీ వార్డు సభ్యులు పోలగోని అంజయ్య గౌడ్ ఆనారోగ్యంతో ఆస్పత్రిలో చికిత్స పొందుతూ శనివారం మృతి చెందారు. యంనంపేట్ లో గ్రామస్తులు, బంధువులు, మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకుల ఆశ్రునాయనాల మధ్య అంత్యక్రియలు జరిగాయి. ఈ మేరకు అంజయ్య గౌడ్ పార్థివ దేహాన్ని సందర్శించి ఘట్ కేసర్ రైతు సేవా సహకార సంఘం చైర్మన్ సింగిరెడ్డి రాంరెడ్డి, పోచారం మున్సిపాలిటీ మాజీ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి, వైస్ చైర్మన్ నానావత్ రెడ్యా నాయక్, సహకార సంఘం మాజీ చైర్మెన్ లు సార శ్రీనివాస్ గౌడ్, డొంకని బిక్షపతి గౌడ్, మాజీ ఎంపిపి బండారి శ్రీనివాస్ గౌడ్, మాజీ కౌన్సిలర్లు, మాజీ ప్రజా ప్రతినిధులు నివాళులు అర్పించారు.

## శ్రీ సాయి ఎంక్లేవ్ లడ్డును 1,84లక్షలకు సంపత్ రెడ్డి పద్మా దంపతులు కైవసం...



**మేడిపల్లి,మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 06):** పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 25వ డివిజన్ శ్రీ సాయి ఎంక్లేవ్ కాలనీలో గణపతి పవిత్రమైన లడ్డును శుక్రవారం రాత్రి 1,84 లక్షలకు సంపత్ రెడ్డి పద్మా దంపతులు దక్కించుకున్నారు. మాజీ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి చేతుల మీదుగా లడ్డును అందించారు. పవిత్రమైన లడ్డును మాజీ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి ఉత్సవ కమిటీ సభ్యులతో కలిసి అందించారు.. అనంతరం స్వామి వారి నిమజ్జన కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు, కాలనీ వాసులు, మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

## చౌదరి గూడెం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిటిసి, జెడ్‌పిటిసి, ఓటర్ల ముసాయిదా జాబితా

-. ఏమైనా అక్షేపణలు ఉన్నచో తొలగింపులు, ఉన్నా తెలియపర్చాలి : ఎంపిడిఓ ప్రవీణ్ కుమార్



జిల్లేడు- చౌదరి గూడెం: మేజర్ న్యూస్:(. సెప్టెంబరు:6): మండల పరిషత్ కార్యాలయంలో ఈ రోజు ఉదయం జరిగిన ఓటర్ల ముసాయిదా జాబితా లేదా సవరణ పై అవగాహన సదస్సు నిర్వహించారు. అనంతరం ఎం పి డి ఓ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ మండల పరిధిలోని అన్ని గ్రామ పంచాయతీ కార్యాలయ లో ఆయా గ్రామాల కు సంబంధించిన ఓటర్ లిస్టులను అతికించడం జరిగిందని ఎం పి డి ఓ ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఎం పి టి సి, జడ్పీటిసి ఎన్నికలకు సంబంధించిన ముసాయిదా ఓటర్ల జాబితా మరియు ముసాయిదా పోలింగ్ కేంద్రాల జాబితాలను ప్రచురించడం జరిగింది అని ఎం పి డి ఓ తెలిపారు. జిల్లేడు- చౌదరి గూడెం మండల ము లో మొత్తం స్థానాలు 9. ఎం పి టి సి,1. జడ్పీటిసి, స్థానాలకు గాను 45. పోలింగ్ కేంద్రాల ను ఏర్పాటు చేశామని ఆయన తెలిపారు. ఈ ట్టి ఓటర్ల జాబితాలో కానీ పోలింగ్ కేంద్రాల విషయాల్లో ఏవెని అభ్యంతరాలు ఉంటే సంబంధిత కార్యదర్శులను కానీ ఎం పి డి ఓ కార్యాలయంలో పిర్యాదు చేయగలరని ఎం పి డి ఓ తెలిపారు. సోమవారం నాడు 11:30 కి స్థానిక ఎం పి డి ఓ కార్యాలయంలో అన్ని రాజకీయ పార్టీల. ప్రతినిధులతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది అని అందరూ సకాలంలో హాజరు కావాలని ఎం పి డి ఓ ప్రవీణ్ కుమార్ తెలిపారు.

## ఎంపిటీసీ, జడ్పీటీసీ ఓటర్ల జాతితా ప్రదర్శన



కొందుర్గు, మేజర్‌న్యూస్(సెప్టెంబర్ 6): ఎంపిటీసీ, జడ్పిటీసీ ఓటర్ల జాబితాను శనివారం మండల పరిషత్ కార్యాలయంలో ప్రదర్శించినట్లు ఎంపిడివో లక్ష్మీ అనురాధ తెలిపారు. రాష్ట్ర ఎన్నికల కమీషనర్ ఆదేశాల మేరకు ఎంపిటీసీ, జడ్పిటీసీ ఓటర్ల జాబితా, అలాగే పోలింగ్ స్టేషన్ల జాబితాను అన్ని గ్రామ పంచాయితీలలో ప్రదర్శించడం జరిగిందని, వీటిపై ఏమైనా అభ్యంతరాలు ఉంటే ఆయా గ్రామాల ప్రజలు, వివిధ పార్టీల నాయకులు ఈ నెల 8వ తేదీ లోపు తెలుపవచ్చునని, ప్రజలు, వివిధ పార్టీల నాయకుల నుంచి వచ్చిన ఫిర్యాదులను స్వీకరించడం జరుగుతుందని ఎంపిడివో తెలిపారు. ఆయా కార్యక్రమాల్లో గణపతి, బాబయ్య, శ్యాం, అన్ని గ్రామాల పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## మా ఆత్మగౌరవాన్ని దెబ్బ తీస్తే అడ్డుకొని తీరుతాం

- ప్రజాస్వామ్యంలో ప్రశ్నించే హక్కు లేదా ..!.
- ఎల్ ఎచ్ పి ఎస్ మండల అధ్యక్షుడు రామ్ చరణ్



జిల్లేడు- చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( సెప్టెంబరు:06): ప్రజాస్వామ్య వ్యవస్థ లో ప్రతిఒక్కరికీ మాట్లాడే హక్కు ఉంటు న్ది, ఎక్కడైనా నిరసనలు ఉద్యమాలు చేసే బాధ్యత ప్రతిఒక్కరికీ హక్కు ఉందని రామ్ చరణ్ తెలిపారు. స్థానిక పోలీస్ లు హౌ జు అరెస్ట్, నిర్బంధించ డం పద్ధతి కాదు అని ఆయన అవేదన వ్యక్తం చేశారు. లంబాడీల ను ఎస్టీ జాబితా నుండి తొలగించాలని, కాంగ్రెస్ నాయకులు సోయం బాబు రావు, తెల్లం వెంకట్ రావు, మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, మంత్రి శితక్క ల ప్రోత్ బలం తో సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు చేయడం మంచిది కాదని ఆయన తీవ్రంగా కండి ఇంచరు. ఈ రోజు నందిగామ మండలము లో నీ అప్పరెడ్డి గూడెం కు వస్తున్నా లంబాడీ హక్కుల సంఘం ఆధ్వర్యంలో అడ్డుకుంటామని ప్రజాస్వామ్య బద్ధంగా తమ నిరసన తెలియ చేసే హక్కు ఉందని రామ్ చరణ్ తెలిపారు. ప్రభుత్వము కు ఎలా బుద్ధిచెప్పలో ఆ సమయం ఆసన్నమైందని రామ్ చరణ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి వినోద్, ఉపాధ్యక్షులు రవి నాయక్, రమేశ్ నాయక్ లు ఉన్నారు.

## గ్రామాల్లో లక్ష రూపాయలు దాటిన గణేష్ లడ్డు వేలం పాటలు



యాచారం, మేజర్ న్యూస్ ( సెప్టెంబర్ 6): యాచారం మండల కేంద్రంలోని పలు గ్రామాల్లో నవరాత్రులు పూజలు అందుకున్న గణేష్ లడ్డు వేలం పాటలు ఊపందుకున్నాయి, లడ్డు ప్రసాదాన్ని కొనడానికి భక్తులు పోటీపడ్డారు. కొన్ని గ్రామాల్లో లక్ష వరకు, కొన్ని గ్రామాల్లో లక్షపైగా లడ్డూ వేలం పాట జరిగింది. నజ్దిక్ సింగారం గ్రామంలోని చైతన్య యూత్ క్లబ్ గణేష్ మండపంలో 107777/- రూపాయలతో వన్నవాడ లక్ష్మీ ప్రభాకర్ రెడ్డి దంపతులు కైవసం చేసుకున్నారు. లడ్డు గ్రహీత ఆ యొక్క ప్రసాదాన్ని స్థానిక ప్రజలకు వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో యూత్ క్లబ్ సభ్యులు, గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున హాజరయ్యారు. మండలంలోని గణపయ్యలు శో భాయమానంగా అలంకరించి, భక్తి శ్రద్ధలతో మంగళ వాయిద్యాల మధ్య గంగమ్మ సన్నిధికి సాగనంపారు.

ఈనెల 13న ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో

## జర్నలిస్టులకు మెడికల్ క్యాంపు

▶▶ మాడ్గుల, ఆమనగల్లు, తలకొండపల్లి, కడ్తాల్ మండలాల జర్నలిస్టులు, వారి కుటుంబసభ్యులు ఉచిత మెడికల్ క్యాంప్‌ను సద్వినియోగం చేసుకోవాలి : వివరాలు తెలిపిన ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి



మాడ్గుల, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 06): ఐక్యత ఫౌండేషన్, వన్ మెడి హబ్ వారి సంయుక్త ఆధ్వర్యంలో ఈనెల 13న కల్వకుర్తి నియోజకవర్గంలోని మాడ్గుల, ఆమనగల్లు, తలకొండపల్లి, కడ్తాల్ మండలాల జర్నలిస్టులు, వారి కుటుంబసభ్యులకు ఉచిత మెడికల్ క్యాంప్ ఏర్పాటుచేస్తున్నట్లు ఫౌండేషన్ చైర్మన్, టాస్క్ సిఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి తెలిపారు. ఆమనగల్లు ఐక్యతా ఫౌండేషన్ కార్యాలయ ఆవరణలో నిర్వహించనున్న ఈ శిబిరంలో జర్నలిస్టుల కుటుంబాలు జబ్బుల బారినపడకుండ ముందస్తు జాగ్రత్తల కొరకు వన్ మెడి హబ్ వారి సహకారంతో గుండె, కిడ్నీ, ఊపిరితిత్తులకు సంబంధించిన పరీక్షలతో పాటు ఇతర వైద్య పరీక్షలు ఉచితంగా నిర్వహించనున్నట్లు ఆయన వివరించారు. ఈ శిబిరాన్ని నాలుగు మండలాల్లో పనిచేస్తున్న జర్నలిస్టులు, వారి కుటుంబసభ్యులంతా సద్వినియోగం చేసుకోవాలని సుంకిరెడ్డి కోరారు. అదే విధంగా ఈనెల 14న కల్వకుర్తి నియోజకవర్గ కేంద్రంలో వన్ మెడి హబ్ సహకారంతో ఐక్యతా ఫౌండేషన్ ఆధ్వర్యంలో జర్నలిస్టులకు ఉచిత వైద్య శిబిరం ఏర్పాటుచేయనున్నట్లు ఆయన వివరించారు. ఈమేరకు శనివారం టాస్క్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్, ఐక్యతా ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి మేజర్‌న్యూస్‌తో మాట్లాడుతూ ఉచిత మెడికల్ క్యాంప్ వివరాలు తెలిపారు.

## రైతుల గోస పట్టించుకోని ప్రభుత్వం

▶▶ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు దుబ్బాక రామచందర్

▶▶ యూరియా సరఫరా లేక ఎర్ర బారుతున్న పంటలు



కందుకూరు, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 06):రైతుల కో-ఆపరేటివ్ ఆఫీసుల చట్టూ తిరుగుతున్న ప్రభుత్వంలో చలనం లేకపోవడం దుర్మార్గమైన చర్యఅని రంగారెడ్డి జిల్లా రైతు సంఘం అధ్యక్షులు దుబ్బాక రామచందర్ అన్నారు. శనివారం ఆయన పత్రిక ప్రకటనలో తెలపుతూ... వాన కాలంలో పంటలో రైతులు వరి నార్లు వేసి యూరియా కోసం ప్రాథమిక వ్యవసాయ కేంద్రం చుట్టూ కాళ్లు అరిగేలా రైతులు తిరుగుతుంటే కనీసం వారు వైపు ప్రభుత్వం కన్నెత్తి చూడడం లేదన్నారు. రాష్ట్రంలో రేవంత్‌రెడ్డి లాగానే కేంద్రంలో మోడి ప్రభుత్వం రైతు ప్రభుత్వం చెప్పుకోవడమే తప్ప రైతులను పట్టించుకోకపోవడం, ఖరీఫ్ సీజన్‌లో ఎంత వరకు ఎరువులు అవసరం అవుతాయని అంచనా వేయక పోవడం సిగ్గు చేటన్నారు వ్యవసాయ పోలాల్లో ఉండాల్సిన రైతులు ఎరువుల కోసం కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారని అన్నారు. టోకన్లు ఇవ్వడమే తప్ప ఇచ్చిన వారి అదిగో లారీ, ఇదిగో వచ్చే అని రైతులనుమభ్య పెడుతున్నారని ఆరోపించారు. రైతుల బాధలు గుర్తిం తక్షణమే రైతులకు కావల్సిన ఎరువులు, మందులు తీసువచ్చి అందించాలని విజ్ఞప్తి చేశారు. రైతాంగానికి సరైన సమయంలో ఎరువులు సప్లై చేయకపోతే పెద్ద ఎత్తున ఆదోళన చేపడుతతామని హెచ్చరించారు.

## బీజేపీ మండల పూర్తి స్థాయి కమిటీ

వెల్లడించిన మండల అధ్యక్షులు నిమ్మ అంజిరెడ్డి



కందుకూరు,మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 06): కందుకూరు మండల భారీతీయ జనతా పార్టీ పూర్తి స్థాయి కమిటీని మండల అధ్యక్షులు నిమ్మ అంజిరెడ్డి వెల్లడించారు. శనివారం రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పతంగి రాజ్‌భూపాల్ గౌడ్ ఆదేశానుసారంతో నూతన కమిటీని ప్రకటించినట్లు అంజిరెడ్డి పేర్కొన్నారు. ఉపాధ్యక్షులుగా ఇంద్రకంటి రవిందర్ గౌడ్, అచ్చన సురేష్,కళ్లెం సుధాకర్‌రెడ్డి, గౌర పర్వతాలు, ప్రధాన కార్యదర్శులుగా చిలుకల రఘునందన్, గౌర ప్రభాకర్, కార్యదర్శులుగా కుమ్మరి నర్సింహ, తాళ్ల బాలేష్, మాదారం కృష్ణ గౌడ్, అచ్చన పద్మపాండు, కోశాధికారి సరోజ నాయక్, 30 మంద కార్యవర్గ సభ్యులతో మండల పూర్తి కమిటీ ఏర్పాటు అయిందని అంజిరెడ్డి తెలిపారు.

## ఎంపీటీసీల ఓటర్ల ముసాయిదా జాబితా విడుదల



కందుకూరు, మేజర్‌న్యూస్ ( సెప్టెంబర్ 06): కందుకూరు మండలంలోని 35 గ్రామ పంచాయతీలలో 16 ఎంపీటీసీల ఓటర్ల ముసాయిదా జాబితా ఎంపీడీవో సరిత శనివారం మండల పరిషత్ కార్యాలయంలో ప్రచురించారు. ఈ సందర్భంగా 6 నుండి 8 వ తేది వరకు అభ్యంతరాలు ఉంటే మండల కేంద్రం తెలపవచ్చని, 8 న ఉదయం 11:30 గంటలకు వివిధ పార్టీలతో సమావేశం ఉంటుందని తెలిపారు.

## 98 వేలకు వినాయక లడ్డు కైవసం చేసుకున్న ఎడ్ల ముఖేష్



కందుకూరు, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 06): మండలంలోని కందుకూరులో గల్లీ బ్రదర్స్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా వినాయక శోభయాత్ర నిర్వహించారు. అంత కుముందు నిర్వహించిన పవిత్ర మైన గణేష్ లడ్డు వేలంలో ఎడ్ల ముకేష్ 98 వేల రూపా యలకు కైవసం చేసుకున్నారు. అనంతరం వినాయకుని శోబ యాత్రగా గంగమ్మ ఒడికి చేర్చారు.

# గడ్డం ప్రసాద్ కుమార్ స్పీకర్ పదవికి రాజీనామా చేసి.. రాజకీయాలు చేయాలి

**వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్**

**వికారాబాద్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 06):** స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ తన స్పీకర్ పదవికి రాజీనామా చేసి రాజకీయాలు చేయాలని వికారా బాద్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ అన్నారు. శనివారం ఆయన ఒక పత్రిక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాల కంటే మన వికారాబాద్ జిల్లా విద్యాపరంగా అట్టడుగున ఉన్న సంగతి మరిచిపోయారా ...అని స్పీకర్ ను ప్రశ్నించారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా మీరు ఉపాధ్యాయులకు చెప్పాల్సింది విద్యార్థులకు మంచిగా చదువు చెప్పి, మన జిల్లాను అగ్రగామిగా నిలపాలని. కానీ మీరు చేస్తున్నది ఏమిటి ..? అన్నారు. విద్యార్థులకు పాఠాలు చెప్పి ప్రయోజకులను చేయమని చెప్పాడనికి బదులు కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని చెప్తున్నారంటే దీనిని ఏ విధంగా అర్థం చేసుకోవాలో మీ విజ్ఞతకే వదిలేస్తున్నానని పేర్కొన్నారు. మీరు ఒక రాజ్యాంగ బద్ధమైన పదవిలో ఉండి, ఇలా కాంగ్రెస్ పార్టీకి కొమ్ము కాస్తున్నట్లు మాట్లాడటం చాలా విడ్డూరంగా ఉందని ఆరోపించారు.

మీకు కాంగ్రెస్ పార్టీ పైన అంత ప్రేమ ఉంటే, స్పీకర్ పదవికి రాజీనామా చేసి, దర్జాగా కాంగ్రెస్ పార్టీ తరపున రాజకీయాలు చేసుకోవాలని హితవు పలికారు. అప్పుడు మిమ్మల్ని ఎవ్వరు తప్పు పట్టారని,అంతేకానీ స్పీకర్ కుర్చీలో కూర్చొని, ఇలా కాంగ్రెస్ పార్టీ తరపున వకాల్తా పుచ్చుకొని, మాట్లాడి, ఉపాధ్యా యులను అవమాన పరచడమే



కాకుండా, రాజ్యాంగ బద్ధమైన స్పీకర్ పదవికి మచ్చ తెస్తున్నారు గుర్తుపెట్టుకోవాలని ఆయన కోరారు.

# గాయపడిన దంపతులకు సపర్యలు చేయించిన రాచకొండ సీపీ సుధీర్ బాబు

- బిజీ షెడ్యూల్ మధ్యలోనూ చొరవ చూపి ప్రథమ చికిత్స
- స్థానికుల ప్రశంసలు పొందిన కమిషనర్
- రోడ్డు ప్రమాదాలపై జాగ్రత్తలు పాటించాలి

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 06):** మహా నిమజ్జనోత్సవం ఏర్పాట్లలో ఊపిరి సలపని బిజీలో ఉన్నప్పటికీ, ప్రమాదంలో గాయపడిన వారికి సపర్యలు చేసి రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు మానవతా విలువలు చాటుకున్నారు. శనివారం ఉదయం బాలాపూర్ గణేషుడిని దర్శించుకోవడానికి ఒక జంట టూ వీలర్‌పై వెళ్తున్న సమయంలో వాహనం అదుపు తప్పి కిందపడిపోయింది. ఘటనలో వారికి గాయాలయ్యాయి. ఈ ప్రమాదం ఆర్సీఐ రోడ్, మల్లాపూర్ వద్ద జరిగింది.

నిమజ్జనోత్సవ పర్యవేక్షణ కోసం వెళ్తున్న సీపీ సుధీర్ బాబు ఆ ఘటనను గమనించి, వెంటనే తన వాహనాన్ని ఆపించి సిబ్బంది సహాయంతో గాయపడిన వారికి ప్రథమ చికిత్స చేయించారు. అనంతరం వారిని సురక్షితంగా వెళ్లేలా చేశారు. బిజీ సమయంలోనూ స్వయంగా చొరవ చూపిన సీపీ సుధీర్ బాబు సేవా దృక్పథం స్థానికులను ఆకట్టుకుంది. ఆయన మానవతా వైఖరిని ప్రశంసిస్తూ ప్రజలు సీపీని అభినందించారు.



**రోడ్డు ప్రమాదాలు నివారించేందుకు సూచనలు :**

ఈ సందర్భంగా సీపీ సుధీర్ బాబు ప్రయాణికులు తప్పనిసరిగా పాటించాల్సిన జాగ్రత్తలను సూచించారు. హెల్మెట్ ధరించడం, సీటు బెల్ట్ వినియోగించడం అలవాటు చేసుకోవాలని, వేగ పరిమితిని మించకూడదని తెలిపారు. మద్యం సేవించి డ్రైవ్ చేయరాదు, డ్రైవింగ్ సమయంలో మొబైల్ ఫోన్ ఉపయోగించరాదు అన్నారు. రాత్రి ప్రయాణాల్లో హై బీమ్ లైట్లు జాగ్రత్తగా వాడాలని, అలసటగా ఉన్నప్పుడు వాహనం నడపరాదని సూచించారు. ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించి సిగ్నల్స్ గౌరవించాలని, లేన్ మార్చే ముందు సూచనలు ఇవ్వాలని హెచ్చరించారు. వాహనం సక్రమ స్థితిలో ఉందో లేదో తరచూ పరిశీలించాలని, ప్రయాణికులు వాహనాల్లో అధికంగా ఎక్కరాదని, బయటకు వాలి మాట్లాడకూడదని సీపీ సుధీర్ బాబు సూచించారు.

# జోనల్ లెవల్ క్రీడలు ప్రారంభం

**కీసర,మేజర్ న్యూస్,(సెప్టెంబర్ 06):**
69 వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో కాప్రా-కీసర జోనల్ లెవెల్ ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు కోకో, కబడ్డీ మరియు వాలీబాల్ ఆటల పోటీలను 9వ తారీకు నుండి 11వ తారీకు వరకు నిర్వహించడం జరుగుతుంది.
వేదిక:- డివైన్ గ్రేస్ ఇంటర్నేషనల్ స్కూల్, చీర్యాల xరోడ్, కీసర మండలం.
-9వ తారీకు నాడు అండర్ 17 బాలురు, అండర్ 14 బాలురకు కోకో పోటీలను నిర్వహిస్తారు, అండర్ 17 బాలికలకు, అండర్ 14 బాలికలకు కబడ్డీ మరియు వాలీబాల్ పోటీలను నిర్వహిస్తారు.
-10 వా తారీకు నాడు అండర్ 17 బాలురు, అండర్ 14 బాలురకు వాలీబాల్ మరియు కబడ్డీ పోటీలను నిర్వహిస్తారు, అండర్ 17 బాలికలకు, అండర్ 14 బాలికలకు కోకో పోటీలను నిర్వహిస్తారు.
-11వా తారీకు నాడు మిగిలిన ఆటలను అలాగే బహుమతి ప్రధాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుంది దీనికిగాను ఎ. మనోహర్ (9440880447) జోనల్ సెక్రెటరీ ప్రకటన ఇవ్వడం జరిగింది. దీనికి గాను "డ్రా" ను మధ్యాహ్నం 2 గంటల తర్వాత నిర్వహించబడును. పాల్గొనవలసిన జట్లు 8వ తారీకు నాడు వారి యొక్క జట్ల పేర్లను నమోదు చేసుకోగలరు.

# గణపతి లడ్డు కైవసం చేసుకున్న రాకేష్ రావు మానస దంపతులు

- 2,70,116/ పలికిన గజానాన యుత్ అసోసియేషన్ గణపతి లడ్డు





**మేడిపల్లి,మేజర్ న్యూస్(సెప్టెంబర్ 06):** పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ 3 వ డివిజన్ పరిధిలోని సత్యనారాయణపురం రోడ్డు నంబర్ 13లోని గజానాన యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కొలువైన గణపతికి అంగరంగ వైభవంగా లంబోదరుని పూజలు నిర్వహించారు.గణేష్ నిమజ్జనం సందర్భంగా జరిగిన లడ్డు వేలం పాటలో రాకేష్ రావు మానసదంపతులు 2,70,116/ లకు లడ్డుని కైవసం చేసుకున్నారు.స్వామి వారి శేష వస్త్రాలు మరియు కలశంను గుండు నరసింహ ఉపేంద్ర దంపతులు రూ.30,116/-లకు దక్కించుకుకోవడంతో గజానాన కమిటీ సభ్యులు వేద పండితులచే మంత్రోచ్ఛనలతో లడ్డు ప్రసాదాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో పీర్జాదిగూడ కాంగ్రెస్ సీనియర్ నాయకులు బైటింటి ఈశ్వర్ రెడ్డి, గజానన యూత్ కమిటీ సభ్యులు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ నిమజ్జనంలో 108 అత్యవసర సేవలు

**మేడ్చల్ & హైద్రాబాద్ జిల్లాల ప్రొగ్రాం మానేజర్ భూమా నాగేందర్**



**కీసర, మేజర్ న్యూస్, (సెప్టెంబర్ 06) :**గణేష్ నిమజ్జనం సందర్భంగా నిమజ్జన ప్రాంతాలలో 108 అత్యవసర సేవలు అందిస్తున్నామని మేడ్చల్ మరియు హైద్రాబాద్ జిల్లాల ప్రోగ్రామ్ మానేజర్ భూమా నాగేందర్ గారు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గణేశ్ నిమజ్జనం సందర్భంగా 108 ఎమర్జెన్సీ అంబులెన్స్ సేవలను నిమజ్జన ప్రాంతాలలో మేడ్చల్ జిల్లాలో మరియు హైద్రాబాద్ జిల్లాలలో 40 ప్రాంతాలలో నిరంతరాయంగా 108 అత్యవసర సేవలు అందిస్తున్నామని ప్రకటించారు. ఈ నెల 6,7,8వ తారీకు వరకు నిమజ్జోత్సవాలు ఎక్కువగా ఉండే అవకాశాలున్నాయని గవర్నమెంట్ వారి ఆదేశానుసారంగా ఈ అంబులెన్స్ సేవలను నిమజ్జన ప్రాంతాలలో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా 108 సిబ్బంది పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికల ఓటరు జాబితా ప్రదర్శన



ఓటర్ లిస్ట్ ప్రదర్శన చేస్తున్న ఎంపీడీవో.

**వికారాబాద్ డెస్క్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 06):**
రాష్ట్ర ఎన్నికల కమీషన్, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు శనివారం కుల్కచర్ల మండల పరిధిలోని ఎంపిటిసి, జెడ్పీటీసీ ఓటరు లిస్టు, పోలింగ్ కేంద్రాల వివరాలను గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో, ఎంపిడిఓ కార్యాలయంలో ప్రదర్శన చేయడం జరిగిందని ఎంపిడిఓ రామకృష్ణ నాయక్ తెలిపారు.కుల్కచర్ల మండలంలో మొత్తం 12ఎంపిటిసి స్థానాలు,63పోలింగ్ కేంద్రాలు, పురుషులు 19066, మహిళలు 19316, ఇతరులు 5గురు కలిపి మొత్తం 38387మంది ఓటర్లు ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది రాజశేఖర్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా రమేష్



జిల్లా ఉత్తమ ఉపాధ్యాయునిగా అవార్డు తీసుకుంటున్నా రమేష్.

**వికారాబాద్ డెస్క్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 06):** కుల్కచర్ల మండల కేంద్రంలోని ఎంపిపిఎస్‌లో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయుడు ఉప్పరి రమేష్ గత 15సంవత్సరాలుగా వివిధ పాఠశాలల్లో అనేక మంది విద్యార్థులను తన బోధన ద్వారా విద్యావంతులుగా తీర్చిదిద్దారు. ఆయన సేవలను గుర్తించి జిల్లా స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక చేయడం జరిగింది. జిల్లా కేంద్రంలో ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన కార్యక్ర మంలో పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి చేతుల మీదుగా అవార్డు స్వీకరించారు. పలువురు ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు, అధికారులు రమేష్‌కు అభినందనలు తెలియజేశారు.

# మాలల భవిష్యత్తు కోసం 8న ఎమ్మెల్యేల క్యాంపు కార్యాలయాల ముట్టడి

### : జిల్లా కన్వీనర్ పరశురాం పిలుపు


కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కన్వీనర్ పరుశురాం..

**షామీర్ పేట, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 6):** మేడ్చల్ జిల్లా శామీర్పేట మండలంలోని అలియాబాద్ గ్రామంలో జాతీయ మాల మహానాడు సమావేశం జరిగింది. మండల అధ్యక్షుడు బొమ్మర్ల నాగరాజు, ప్రధాన కార్యదర్శి నిరుడి బాలేష్ ఆధ్వర్యంలో శనివారం జరిగిన ఈ సమావేశానికి జిల్లా మాల మహానాడు కన్వీనర్ గుజ్జుక పరశురాం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం మాలల పట్ల సవతి తల్లి ప్రేమ చూపుతోందని తీవ్రస్థాయిలో విమర్శించారు. జీవో నెంబర్ 99 కారణంగా మాల విద్యార్థుల భవిష్యత్తు చీకటిమయం అవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్సీ వర్గీకరణకు సంబంధించిన ఈ జీవోలో అందరు ఎమ్మెల్యేలూ భాగస్వాములేనని ఆరోపించారు.

సెప్టెంబర్ 8న జిల్లా వ్యాప్తంగా ఎమ్మెల్యేల క్యాంపు కార్యాలయాలను మాల మహానాడు ఆధ్వర్యంలో ముట్టడి చేయాలని జాతీయ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి సుధాకర్ పిలుపునిచ్చారని ఆయన గుర్తుచేశారు. రోస్టర్ విధానంలో మాలలకు తీవ్రమైన అన్యాయం జరుగుతోందని, రోస్టర్ పాయింట్‌ను 22 నుండి 16కు తగ్గించాలని డిమాండ్ చేశారు. జీవో 99ను వెనక్కి తీసుకోవాలని, సవరించకుంటే ముట్టడితో పాటు మరిన్ని ఆందోళనాత్మక కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

మాలల భవిష్యత్తును దెబ్బతీయాలని ఎవరైనా ప్రయత్నిస్తే వారికి తగిన బుద్ధి చెప్పడానికి మాల మహానాడు సిద్ధంగా ఉందని పరశురాం స్పష్టం చేశారు. ఈ సమావేశంలో లాల్‌గడి మల్కాపేట గ్రామ అధ్యక్షుడు కైరా బాలు, బందేల నరేష్, బత్తుల ఆంజనేయులు, గుజ్జుక నర్సింగరావు, కైరా మణివర్ధన్, అంకాల వేణు, మేడిపల్లి ప్రకాష్, పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

# భర్తను చంపిన కేసులో భార్యను రిమాండ్ చేసిన పోలీసులు




**కోటపల్లి మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 6):** మండల పరిధిలోని రాంపూర్ గ్రామంలో గురువారం అర్ధరాత్రి భర్త తలపై బండం యి మోదీ హత్య చేసిన సంఘటన తెలిసిందే. ఈ విషయాన్ని పూర్తిగా విచారణ చేసిన పోలీసులు మృతుని భార్య సుజాత హత్య చేసినట్లు నేరం ఒప్పుకున్నట్లు ధారూర్ సిఐ రఘురాములు మీడియాకు వెల్లడించారు. ఈ విషయమై మృతుని భార్య సుజాతను శనివారం రిమాండ్ చేసి చర్లపల్లి జైలుకు తరలిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## జడ్పీటిసి, ఎంపిటిసిలకు సంబంధించిన డ్రాఫ్ట్ ఓటర్ జాబితాలను, పోలింగ్ కేంద్రాల జాబితాలు ప్రచురణ...

- జిల్లాలోని అన్ని ఎంపీడీవో కార్యాలయాల్లో జాబితాలు ప్రచూరించాం
- జిల్లా అదనపు కలెక్టర్, జడ్పీ సీఈవో ఎం.సుధీర్



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 06):** జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్ ఆమోదం మేరకు జడ్పిటిసికి సంబంధించిన డ్రాఫ్ట్ ఓటర్ల జాబితా మరియు పోలింగ్ కేంద్రాల జాబితా ను జిల్లా పరిషత్ కార్యాలయంలో జిల్లా అదనపు కలెక్టర్, జడ్పీ సీఈవో ఎం.సుధీర్ శనివారం ప్రచురించారు. అదేవిధంగా జిల్లా కలెక్టర్ కార్యాలయం, ఆర్డీవో కార్యాల యంలలో కూడా ప్రజల సమాచారం కోసం ప్రచురించడం జరిగిందని జిల్లా అదనపు కలెక్టర్, జెడ్పి సీఈవో ఎం. సుధీర్ తెలిపారు. వికారాబాద్ జిల్లాలోని అన్ని మండల స్థాయిలో ఎంపీడీఓ లు తమ తమ మండలాలలో పబ్లికేషన్ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీ కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మాసబ్ చెరువు వినాయక నిమజ్జనం ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి





తుర్కయంజాల్, మేజర్ న్యూస్,( సెప్టెంబర్ 06) : తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని మాసాబ్ చెరువు వద్ద వినాయక నిమజ్జనాలతో భక్తుల కోలాహలం నెలకొంది. నిమజ్జనం వద్ద ఏర్పాట్లను ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి పరిశీలించారు. నిమజ్జనానికి వచ్చిన గణనాథుడికి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాసాబ్‌చెరువు వద్ద నిమజ్జనాలకు ప్రత్యేక ఏర్పాట్లు చేశామన్నారు. గత ఏడాది కంటే ఈ సంవత్సరం భారీగా గణనాథులు తరలివచ్చే అవకాశం ఉందన్నారు. హైదరాబాద్ పరిసర ప్రాంతాల నుంచి మాసబ్ చెరువుకు పెద్ద ఎత్తున గణనాథులను తీసుకువస్తారని చెప్పారు. సుమారు 10వేల వినాయకులు నిమజ్జనం అయ్యే ఛాన్స్ ఉందని వెల్లడించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆదిభట్ల పోలీసులు బందోబస్తు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ట్రాఫిక్, విద్యుత్, అగ్నిమాపక, ఇతర శాఖల అధికారులు మాసాబ్ చెరువు వద్ద విధులు నిర్వహిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో టీజీ క్యాబ్ వైస్ చైర్మన్, డీసీసీబీ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య, మున్సిపల్ కమిషనర్ అమరేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుండ్లపల్లి ధనరాజ్ గౌడ్ , కొత్త కురుమ మంగమ్మ శివకుమార్, కొశికె ఐలయ్య, కాకుమాను సునీల్, మర్రి మహేందర్ రెడ్డి,నారని శేఖర్ గౌడ్, మేతరి దర్శన్, కొంతం వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# వినాయక లడ్డూ కైవసం చేసుకున్న ఆసీఫ్ జానీ


లడ్డూ దక్కించుకున్న ఆసీఫ్ జానీ

**కందుకూరు, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 06):** వినాయక చవితి ఉత్సవాలు దేశవ్యాప్తం అత్యంత వైభవంగా జరుపుకుంటారు. కొన్ని ప్రాంతాలలో కులమతాలకతీతంగా ఉత్సవాలలో పాల్గొంటారు. కందుకూరు మండలం మహమద్‌నగర్ గ్రామానికి చెందిన ఆసీఫ్ జానీ మండల కేంద్రంలో నవతరం యూత్ అసోసియేషన్ ఏర్పాటు చేసిన వినాయక మండపం వద్ద నిర్వహించిన లక్కిడ్రాలో ఆసీఫ్ జానీ వినాయక లడ్డూ దిక్కంచుకున్నారు. దీంతో ఆసీఫ్ జానీ సామాజిక సేవా కార్యక్రమాలతో పాటు, కరోనా కష్ట కాలంలో ఎంతో మందికి అండగా నిలిచారని, పవిత్రమైన వినాయక లడ్డు పొందడం పట్ల వివిధ సంఘాల నాయకులు హర్షం వ్యక్తం చేశారు. దీంతో భగవంతుని దయతో ప్రజలు సుఖశాంతులతో ఉండాలని,పవిత్రమైన ప్రసాదం పొందడం అదృష్టంగా భావిస్తున్నానని ఆయన తెలిపారు.

# కొందుర్గులో క్షుద్రపూజల కలకలం


క్షుద్రపూజలు చేసిన స్థలం

**కొందుర్గు, మేజర్‌న్యూస్(సెప్టెంబర్ 6):** మండల కేంద్రం శివారులో ఉన్న శ్రీలక్ష్మీనర్సింహ్మస్వామి పాత దేవాలయం సమీపంలో క్షుద్రపూజలు శనివారం కలకలం రేపాయి. మండల కేంద్రానికి దాదాపు రెండు కిలోమీటర్ల దూరంలో పాత దేవాలయం ఉండడంతో, అక్కడ గతంలో ఎక్కువగా గుప్త నిధుల కోసం తవ్వకాలు జరిగేవని, కానీ మొట్ట మొదటిసారిగా క్షుద్రపూజలు చేసిన సంఘటన వెలుగులోకి రావడంతో, మండల కేంద్ర వాసులు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. దేవాలయం వద్ద క్షుద్రపూజలు అంటూ సోషల్ మీడియాలో ఫోటోలు, వీడియోలు చక్కర్లు కొట్టడంతో, మండల కేంద్రంలో ఎక్కడ చూసినా, ఇదే విషయం పై చర్చించుకుంటున్నారు. తాము ఎప్పుడు ఇలాంటి సంఘటనలు వినలేదని, చూడలేదని వృద్దులు అంటున్నారు. దేవాలయానికి సమీపంలో ఉన్న పోదల మధ్యలో గుంత తీసి, నిమ్మకాయలు, నల్ల కోడి, పసుపు, కుంకుమ, కొబ్బరికాయలు పెట్టారు. కొద్ది దూరంలో బట్టలు, ఒక చేతి సంచి ఉండడంతో గ్రామస్థులు భయాందోనలు చెందుతున్నారు. దేవాలయం చుట్టు పక్కల ఉన్న పోలాలకు వెళ్లే రైతులు భయపడుతున్నారు. గుర్తు తెలియని వ్యక్తులు, దేవాలయం సమీపంలో ఇలాంటి పనులు చేయడం పట్ల మండల కేంద్రవాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దేవాలయం వద్ద ఇలాంటి సంఘటనలు మళ్లీ జరుగకుండా చర్యలు తీసుకోవాలని మండల కేంద్ర వాసులు కోరుతున్నారు. సంఘటన స్థలాన్ని పోలీసులు సందర్శించారు.

# వెళ్లిరావయ్యా-గణపయ్యా...

## వినాయకుడికి ప్రత్యేక పూజలు.

**● ఎస్ఐ భరత్ కుమార్ రెడ్డి**

**పూడూర్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 6):**
వినాయకుడి ఆశీస్సులతో ప్రజలంతా సుఖ:సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని స్థానిక ఎస్సై భరత్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలోని చెన్గోముల్ గ్రామంలోని హనుమాన్ ఆలయంలో ప్రతిష్టించిన వినాయకుడిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. కంకల్ గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు నీరటి నరసింహులు కుటుంబ సభ్యులతో కలిసి ఘనపయ్యకు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం కాలనీవాసులకు అన్నప్రసాదాలు ఏర్పాటు చేయడం జరిగింది. చన్గోముల్ గ్రామంలో కన్నయ్యల జంగయ్య వేలంపాటలో వినాయక లడ్డును 90 వేలకు దక్కించుకున్నారు. కండ్లపల్లి గ్రామంలో హనుమాన్ ఆలయం వద్ద ఏర్పాటుచేసిన వినాయకుడి లడ్డు ప్రసాదాన్ని బేగరి ఆనందం 1,41 లక్షలకు లడ్డును దక్కించుకున్నారు. గ్రామాలలో మహిళలు, యువకులు ఉత్సాహంగా డాన్సులు చేస్తూ సంబరాలు చేసుకున్నారు. దీంతో గ్రామాలలో పండగ వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా ఎస్సై భరత్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. పండగలను శాంతియుతంగా జరుపుకోవాలని సూచించారు. వినాయక నిమజ్జనాలకు గ్రామాలలో పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. చెన్గోముల్ గ్రామంలో నాయకులు శ్రీనివాస్ రెడ్డి,యాదగిరి గౌడ్,కన్నయోల రాజు, వెంకటయ్య, శ్రీనివాస్, కండ్లపల్లి గ్రామంలో మాజీ సర్పంచ్ యాదమ్మ సదానందం,యువజన సంఘాల సభ్యులు మల్లేష్, వెంకటేష్,శివకుమార్ గ్రామ పెద్దలు మహబూబా అలీ, బాలయ్య కంకల్ గ్రామంలో ప్రభు,బాలు ప్రభాస్ యువజన సంఘాల సభ్యులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.







### నాగారం సత్యనారాయణ కాలనీలో

# గణేష్ పూజా కార్యక్రమం



**కీసర, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 6):**
నాగారం మున్సిపాలిటీ పరిధిలోని సత్యనారాయణ కాలనీ రోడ్ నంబర్ 1 & 2లో, వెస్ట్ గాంధీనగర్ గణేష్ మండపంలో పూజా కార్యక్రమం శనివారం భక్తిశ్రద్ధలతో జరిగింది. ఈ సందర్భంగా నాగారం మున్సిపల్ మాజీ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి మాట్లాడుతూ, గణనాథుడి ఆశీస్సులతో ప్రతి ఇంటా శాంతి, ఐశ్వర్యం నెలవాలని కోరుకున్నారు. కాలనీలో అభివృద్ధి పనులు వేగంగా జరగడానికి ఎల్లప్పుడూ సహకారం అందిస్తానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్‌లు బిజ్జ శ్రీనివాస్ గౌడ్, కౌకుట్ల అనంతరెడ్డి, నారాయణ కాలనీ ప్రెసిడెంట్ మధుసూదన్ రెడ్డి, బీజేపీ యువజన నాయకుడు కౌకుట్ల రాహుల్ రెడ్డి, నాగరాజు, కాలనీ అసోసియేషన్ సభ్యులు మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# కేంద్ర పథకాలను పక్కదారి పట్టిస్తున్న కాంగ్రెస్

**● ప్రధాన మంత్రి ఆవాస్ యోజన గ్రామీణ (PMAYG) నిరుపేద కుటుంబాలకు పక్కా గృహాలు అందించడం ఈ పథకం లక్ష్యం.**

**● నిత్యావసర వస్తువులపై జీఎస్టీ తగ్గుదల మధ్యతరగతి ప్రజలకు శుభవార్త ● ఆదాయ పన్ను రాయితీలతో ఊరట కల్పించిన కేంద్ర ప్రభుత్వం.. ● బీజేపీ మండల అధ్యక్షులు ఆకుల శివకుమార్**

యాలాల్ మేజర్ న్యూస్: (సెప్టెంబర్ 6 )
మండలం కాంగ్రెస్ పార్టీ నాయకులు చేస్తున్న కుటీల రాజకీయాలు మానుకోవాలని బిజెపి యాలాల మండల అధ్యక్షులు శివకుమార్ అన్నారు,లక్ష్మి నారాయణపూర్ చౌరస్తాలో బిజెపి నాయకులతో కలిసి ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలలో కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి ఆవాస్ యోజన గ్రామీణ ప్రాంతంలో నిరుపేద కుటుంబాలకు గుర్తించి ఇండ్లు మంజూరు చేయడం ప్రభుత్వ లక్ష్యం అన్నారు. ఈ విషయాన్ని ప్రజలకు తెలియజేయాలని అన్నారు,ట్రాన్సుఫార్మర్లు, దీనదయాల్ ఉపాధ్యాయ స్కీమ్ ద్వారానే కేంద్ర ప్రభుత్వ నిధులతో మంజూరు చేయడం జరిగింది. అందించిన



విషయంలో కేంద్ర ప్రభుత్వం సహాయం అన్నారు,అనంతరం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలోను కూడా కేంద్ర ప్రభుత్వం వాటా ఉంది అన్నారు ఉపాధి హామీ పథకం కింద అనేక గ్రామాలలో సిసి రోడ్ల నిర్మాణం చేపట్టింది కూడా కేంద్ర ప్రభుత్వం మేనని ఈ విషయాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుందని విమర్శించారు ఇటువంటి రాజకీయ మానుకోవాలని సూచించారు,ఈ కార్యక్రమంలో మాజీ మండల పార్టీ అధ్యక్షులు యాదగిరి మాజీ మండల పార్టీ అధ్యక్షులు రాములు నాయక్ జుంటుపల్లి నారాయణ రెడ్డి, బిజెపి పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాంపల్లి చెరువులో వినాయక నిమజ్జనం

**● సౌకర్యాలపై సూచనలు చేసిన మాజీ చైర్మన్ చంద్రారెడ్డి**



**కీసర,మేజర్ న్యూస్,(సెప్టెంబర్ 06):** గణేశుని నిమజ్జనం సందర్భంగా నాగారం మున్సిపాలిటీ పరిధిలోని రాంపల్లి చెరువుని శనివారం మాజీ చైర్మన్ చంద్రారెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయనతో పాటు మాజీ కౌన్సిలర్ బిజ్జ శ్రీనివాస్ గౌడ్, ఎం. శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలంటూ మున్సిపల్ సిబ్బందికి సూచించారు. చెరువు వద్ద భద్రతా చర్యలు, లైటింగ్, త్రాగునీటి సదుపాయం, ట్రాఫిక్ నియంత్రణ వంటి ఏర్పాట్లను పకడ్బందీగా అమలు చేయాలని ఆయన పేర్కొన్నారు.

# పవిత్ర పుణ్య క్షేత్ర మైనగానుగపూర్‌కు తాండూరు నుండి ఆర్టీసీ బస్...

**● బస్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి**

**తాండూరు,మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 6):**
తాండూరు ఆర్టీసీ డిపో నుండి కర్ణాటక రాష్టంలోని గుల్బర్గా జిల్లా పవిత్ర పుణ్యక్షే త్రమైన దాత్తత్రేయ స్వామి వారు వెలసి ఉన్న గానుగపూర్‌కు శనివారం నాడు ఆర్టీసీ బస్‌ను ప్రారంభించారు. ఈ బస్‌ను తాండూరు ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి ప్రారంభించారు.ఆర్టీసీ అధికారులు, ప్రజాప్రతినిధులు, పార్టీ నేతలతో కలిసి ఆయన జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి మాట్లాడుతూ.... భక్తులు, ప్రజల సౌకర్యార్థం బస్‌ను ప్రారంభం చేసినట్లు పేర్కొన్నారు. తమ ప్రభుత్వం ప్రజలకు అండగా ఉంటుంది అని అన్నారు. ఈ కార్యక్రమం లో ఉమ్మడి జిల్లా డీసీసీబీ వైస్ చెర్మన్ రవి గౌడ్, తాండూరు మార్కెట్ కమిటీ చెర్మన్ బాల్ రెడ్డి, నేతలు డాక్టర్ సంపత్ కుమార్, మురళీ కృష్ణ గౌడ్, పట్లోళ్ల నర్సిములు, అబ్దుల్ రాహుఫ్, ప్రభాకర్ గౌడ్, డిపో



మేనేజర్ సురేష్, తదితరులు పాల్గొన్నారు. ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి మొట్ట మొదటి టికెట్ కొని కొద్ది దూరం ప్రయాణించారు.

# పంచాయతీ భవనానికి భూమి పూజ



**కొడంగల్, మేజర్ న్యూస్ (సెప్టెంబరు 6):**
కొడంగల్ మండలంలోని ఉడిమమేశ్వరం గ్రామంలో రూ.30 లక్షలతో నూతన పంచాయతీ భవన నిర్మాణానికి కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నందారం ప్రశాంత్ శనివారం భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధే కాంగ్రెస్ ధ్యేయం అన్నారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం అభివృద్ధి పనులను చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ప్రతీ గ్రామంలో మౌలిక వసతులను కల్పించడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో గ్రామాలను అభివృద్ధి పథంలోకి తీసుకెళ్తూ ప్రజల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు హన్మిరెడ్డి, కుమ్మరి మొగులయ్య, శ్రీనివాస్‌రెడ్డి, కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు కుమ్మరి శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి రమేశ్, ఫీల్డ్ అసిస్టెంట్ జనార్ధన్, కానగడ్డ శ్రీనివాస్, లక్ష్మప్ప, మాసప్ప, ఈడిగి అంజిలప్ప, గండి మహేశ్, సయ్యద్ పాష, సాయిలు, అప్సర్ పాష, కాంట్రాక్టర్ సుభాష్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# స్మారక స్థూపం ఆవిష్కరణకు ప్రతి ఒక్కరు హాజరు కావాలి

**తెలంగాణ ఉద్యమ వేదిక రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పోరాటాల రామన్న**

**దోమ, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 06):**
స్వర్గీయ వెంకటయ్య స్మారక స్తూపం ఆవిష్కరణకు ప్రతి ఒక్కరు హాజరు కావాలనీ తెలంగాణ ఉద్యమ వేదిక రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పోరాటాల రామన్న అన్నారు. నేడు ఆదివారం ఉదయం 10 గంటలకు ఆవిష్కరణ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమనీకి ముఖ్య అతిథులుగా పెద్దలు జీబి రాజ్,రజని సాయి చందు,పెద్దలు బహుజన ఉద్యమ నేత పిటి.రాములు,పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి,హైకోర్టు న్యాయవాది కడుమూరు ఆనందం,వ్యవసాయ కార్మిక సంఘం వెంకటయ్య, గోవింద్ నాయక్,సిపిఐ వెంకట్,సునంద బుగ్గన యాదవ్,ఉద్యోగ సంఘాల నాయకులు ఎస్సీ,ఎస్టీ, బీసీ సంఘాల నాయకులు, తెలంగాణ ఉద్యమకారులు, ప్రజాసంఘాల నాయకులు, కార్మిక యువజన ప్రజా సంఘాల నాయకులు హాజరవుతున్నారని తెలిపారు.కావున ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో పాల్గొని స్థూపావిష్కరణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ప్రతి ఒక్కరిని కోరారు.



# శ్రీ శ్రీ వీరాంజనేయ భక్త సమాజం గణనాథుడు గంగమ్మ ఒడిలోకి

- "నవరాత్రులు పూజలందుకున్న గణనాథుడు బై బై" - "అంగరంగ వైభవంగా బడంగ్ పేట్ వీరాంజనేయ భక్త సమాజం శోభాయాత్ర"









బాలాపూర్ మేజర్ న్యూస్(సెప్టెంబర్ 06): గత తొమ్మిది రోజులుగా భక్తుల పూజలు అందుకున్న బడంగ్ పేట్ శ్రీ శ్రీ వీరాంజనేయ భక్త సమాజం ఏర్పాటు చేసిన బడా గణనాథుడు శనివారం గంగమ్మ ఒడిలోకీ శోభయాత్ర అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ శ్రీ శ్రీ వీరాంజనేయ భక్త సమాజం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బడా విఘ్నేశ్వరుడు అశ్లేష జనంలో ఊరేగింపుతో శనివారం శోభాయాత్రగా తరలి వెళ్లారు. ఊరేగింపులో గణనాథుని ముందు అంగరంగ వైభవంగా సంస్కృతిక కార్యక్రమాలు విలసిల్లాయి, భజనలు కోలాటాలు డీజే డాన్సులతో యువత కదం తొక్కారు. ఈ నేపథ్యంలో, శనివారం నాడు జరిగిన లడ్డూ వేలంలో గౌర సత్తయ్య 7,10,000 రూపాయలకు కుమారులు బీరప్ప సురేష్ మనవళ్ల, మనవరాల సమక్షంలో లడ్డూను చేజిక్కించుకున్నారు. గత సంవత్సరం కూడ గౌర సత్తయ్య ఆ దేవదేవ ప్రసాదం రెండోసారి దక్కించుకోవడం చాలా ఆనందంగా ఉందని కుటుంబ సభ్యులు గౌర సురేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ వీరాంజనేయ భక్త సమాజం సభ్యులు మాజీ కార్పొరేటర్లు, నాయకులు కార్యకర్తలు, బడంగ్ పేట్ గ్రామ ప్రజలు పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొని గణనాథునికి బై బై చెప్పారు.

# బాలాపూర్ లడ్డు వేలం పాటలో ఊరేగింపు కార్యక్రమంలో పాల్గొన్న తీగల




బాలాపూర్ మేజర్ న్యూస్(సెప్టెంబర్ 06): గణపతి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆఖరి రోజైన నిమర్జనం కార్యక్రమంలో భాగంగా లడ్డు వేలం పాటలో ఊరేగింపు కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి పాల్గొన్నారు. మహేశ్వరం నియోజవర్గం బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాలాపూర్ గ్రామంలో ప్రపంచ ప్రసిద్ధిగాంచిన బాలాపూర్ బడా వినాయకుని లడ్డు వేలం పాటలో పాల్గొని గణనాథుని ఊరేగింపు కార్యక్రమంలో మహేశ్వరం మాజీ శాసనసభ్యులు తీగల కృష్ణారెడ్డి పాల్గొనడం ఆనందంగా ఉందని అన్నారు. ఈ సందర్భంగా తీగల కృష్ణారెడ్డి మాట్లాడుతూ... 11 రోజులు ఆ విగ్నేశ్వరుడికి పూజలు అందించిన కమిటీ సభ్యులను ముందుగా అభినందించారు. గతంలో తాను కూడ ఒకసారి లడ్డు దక్కించుకొని ఎమ్మెల్యే కావడం జరిగినది చెప్పుకొచ్చారు. ముఖ్యంగా బాలాపూర్ గణేష్ ఉత్సవ సమితి వారిని అభినందిస్తూ 11 రోజులు అనేక మందికి దర్శనం ఇప్పిస్తూ ఎందరో వీఐపీలు కూడ ప్రత్యేక దర్శనాలు కల్పించినందుకు వారికీ మనస్పూర్తిగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ తీగల అనిత హరినాథ్ రెడ్డి, బాలాపూర్ గణేష్ ఉత్సవ సమితి సభ్యులు, ప్రజలు పెద్ద ఎత్తున బాలాపూర్ గణేష్ శోభాయాత్ర లో పాల్గొన్నారు.

# ఘనంగా వెంకటేశ్వర్ నగర్ 35 బ్లాక్ వినాయక ఉత్సవ కమిటీ వినాయకుడి నిమజ్జన కార్యక్రమం

**ఒక లక్ష 81 వేలు పలికిన లడ్డు ధర...51 వేలు పలికిన గల్లా పెట్టే ధర**





కూకట్ పల్లి మేజర్ న్యూస్ : శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని వివేకానంద నగర్ డివిజన్లో గల వెంకటేశ్వర నగర్ 35 బ్లాక్ వినాయక ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన గణనాథుని వద్ద నిమజ్జన కార్యక్రమం జరిగింది. వినాయక ఉత్సవ కమిటీ అధ్యక్షులు సిహెచ్ హనుమంతరావు, ప్రధాన కార్యదర్శి గిన్ని ప్రవీణ్ సాగర్ ఆధ్వర్యంలో తొమ్మిది రోజులపాటు నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా వినాయక మండపం వద్ద లడ్డు వేలం పాటలో పలువురు పాల్గొనగా వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు కల్లేపల్లి లక్ష్మణ్ ఒక లక్ష 81 వేల రూపాయలకు లడ్డూను వేలంపాడి దక్కించుకున్నారు. అలాగే గల్ల పెట్టిని వినాయక ఉత్సవ కమిటీ సభ్యులు సిహెచ్ హనుమంతరావు 51 వేల రూపాయలకు పాడుకున్నారు. ఈ సందర్భంగా గణనాథుని ఊరేగింపు కార్యక్రమం అట్టహాసంగా జరిగింది. స్థానిక మహిళలు కమిటీ సభ్యులు భక్తులు పెద్ద సంఖ్యలో కార్యక్రమంలో పాల్గొన్నారు. వెంకటేశ్వర నగర్ నుండి బయలుదేరిన గణనాధుడు ఆల్విన్ కాలనీ మీదుగా కూకట్ పల్లి ఐడియల్ చెరువులో నిమజ్జనం చేశారు.

# శకుంతల రెసిడెన్సీలో గణనాధుడి లడ్డూను వేలం పాటలో దక్కించుకున్న నాగబ్రహ్మాచారి



వనస్థలిపురం, మేజర్ న్యూస్ః శకుతల రెసిడెన్సీలో గణపతి నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరిగాయి. నవరాత్రులు ప్రత్యేక పూజలందుకున్న స్వామి వారి లడ్డూ ప్రసాదాన్ని వేలం పాటలో సామాజిక కార్యకర్త నాగ బ్రహ్మాచారి 24 వేల రూపాయలకు దక్కించుకున్నారు. ఈ సందర్బంగా ఉత్సవ నిర్వాహకులు వారిని సత్కరించి లడ్డూ ప్రసాదాన్ని అందజేశారు.

# మాదర్ లాంప్ లో మానసిక వికలాంగులకు అన్నదానం



వనస్థలిపురం, మేజం న్యూస్ః వైదేహి నగర్ రెబిలియన్స్ మణి కంఠ యూత్ అసోసి యేషన్ వారి సహ కారంతో మదర్ థెరిస్సా ఛారిటబుల్ సొసైటీ అధ్యక్షులు చేపూరి శంకర్ వనస్థలిపురంలోని మదర్ లాంప్ అనాదా శ్రమంలో అన్నదానం చేశారు. సమాజిక సేవా కార్య క్రమాలలో భాగంగా ప్రతి ఒక్కరు తమకు తోచినంతలో అనాథలు, పేదలకు సహాయ సహకారాలు అందజేయాలని ఈ సందర్బంగా చేపూరి శంకర్ ఆకాంక్షించారు అన్నదాన కార్యక్రమానికి సహకరించిన వైదేహినగర్ రెబిలియన్స్ మణికంఠ యూత్ అసోసియేషన్ సభ్యులకు ఆయన ప్రత్యేక ధన్యవా దాలుతెలిపారు. కార్యక్రమంలో కళ్యాణ్, వినయ్, సాంబయ్య, యాదయ్య, మదర్ లాంప్ ఇన్చార్జ్ మమత తదితరులు పాల్గొన్నారు.

## 75 వేల రూపాయలు పలికిన సత్యసాగర్ కాలనీ గణనాదుడి లడ్డూ



వనస్థలిపురం,మేజర్న్యూస్ః బిఎన్రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని సత్యసాగర్ కాలనీ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాదుడి లడ్డూ వేలం పాటలో 75,101/ రూపాయలు పలికింది. లడ్డూను ఆదినారాయణ దక్కించుకోగా, స్వామి వారి పంచెను 20,101/రూపాయలకు శ్యాంప్రసాద్ దక్కించుకున్నారు. ఈ సందర్భంగా ఉత్సవ నిర్వాహకులు ఇరువురిని శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో శ్యామ్, శివరాజ్, శ్రీనివాస్, రాజేష్, అరుణ్, వెంకట్, శ్రీ కాంత్రెడ్డి, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# బిఎన్రెడ్డినగర్ డివిజన్లోని గణనాధులను సందర్శించి స్వామి వారికి ప్రత్యేక పూజలు చేసిన కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి

కార్పోరేటర్ను సత్కరించిన ఉత్సవ నిర్వాహకులు



వనస్థలిపురం,మేజర్న్యూస్ఃవినాయక నవరాత్రి ఉత్సవాలలో భాగంగా బిఎన్రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని సచివాలయనగర్ గాయత్రి భవన్, గాయత్రినగర్ వూ స్కూల్, ఎపిఆర్ క్రిస్టల్ విల్లాస్, మారుతీనగర్ కాలనీలలో నెలకొల్పిన గణనాధులను కార్పోరేటర్ మొద్దు లచ్చిరెడ్డి సంద ర్శించి స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైదేహినగర్ కాలనీ అధ్యక్షులు దామోదర్రెడ్డి, హరిహరపురం కాలనీ శంకరయ్యగౌడ్, బృందావన్ కాలనీ అధ్యక్షులు శశికాంత్, సౌభాగ్యనగర్ కాలనీ మాజీ అధ్యక్షులు నందకిషోర్, బిజెపి నాయకులు శ్రీనివాస్రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# దేశ నిర్మాణంలో ఉపాధ్యాయులది కీలక పాత్ర...

- ఘనంగా తాండూరు మండల ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం
- ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే బుయ్యాని మనోహర్ రెడ్డి



**తాండూర్ రూరల్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 6)** :సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగా ప్రతి సంవత్సరం జిల్లా మండల ఉత్తమ ఉపాధ్యాయుల ను ఎన్నుకోవడం ఆనవాయితీ అందులో భాగంగా శనివారం వినాయక కన్వెన్షన్‌లో తాండూరు నియోజకవర్గ యాలాల, ప్లేముల్, భాషిరాబాద్, తాండూర్ మండలం, తాండూర్ టౌన్ ఉత్తమ ఉపాధ్యాయులకు (82 మంది ) సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తాండూరు ఎమ్మెల్యే బుయాని మనోహర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... సమాజంలో అమ్మా, నాన్నల తర్వాత స్థానం గురువుకి ఇచ్చారని, గురువు గొప్పతనాన్ని డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ దేశానికి చాటి చెప్పారని, ఆయన చేసిన సేవలు మరువలేనివని కొనియాడారు. తెలంగాణ విద్యార్థులు ప్రపంచంతో పోటీపడేలా ఒక్కోటి రూ.200 కోట్ల వ్యయంతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలను నిర్మిస్తున్నట్లు తెలిపారు. తొలి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల సీఎం రేవంత్ రెడ్డి త్వరలోనే ప్రారంభోత్సవాలు చేస్తారని తెలుగే చెప్పారు. ఉపాధ్యాయులు నిరంతరం విద్యార్థులు గా నేర్చుకుంటూనే తరగతి గది లో విద్యార్థుల సర్వతోముఖభి వృద్ధికై పాటుపడాలని ఆకాంక్షించారు. ఉపాధ్యాయులు ప్రతీ విషయాన్ని తాము ముందుగా చదువుకొని విషయం పై పట్టు పెంచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి వైస్ చైర్మన్ రవీందర్ గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్ రెడ్డి, మురళి డాక్టర్ సంపత్ కుమార్,గౌడ్, అజయ్ ప్రసాద్, సురేందర్ రెడ్డి, టౌన్ ప్రెసిడెంట్ హబీబ్ లాల్, అబ్దుల్ రావుఫ్, పి ఆర్ టి యు నాయకులు, జైపాల్ రెడ్డి, నర్సిరెడ్డి, నాగప్ప, మొగుళప్ప, క్రిష్టప్ప, పిఆర్టియు తాండూరు మండల అధ్యక్షులు జొన్నల వినోద్ కుమార్, మాజీ కౌన్సిలర్ సోమశేఖర్, సత్యమూర్తి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పింఛన్ల పెంపుపై ఛలో మేడ్చల్ కలెక్టరేట్‌ని విజయవంతం చేయాలి



- ఎంఆర్ పిఎస్ జిల్లా అధ్యక్షుడు పంగ ప్రణయ్ కుమార్ మాదిగ

**ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 06)** : వికలాంగులు, వితంతులు వృద్ధుల పింఛన్‌ల పెంపుకై చేపట్టిన ఛలో మేడ్చల్ కలెక్టరేట్ కార్యక్రమానికి పింఛన్ ధారులు తరలివచ్చి మహా ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎంఆర్ పిఎస్ జిల్లా అధ్యక్షుడు పంగ ప్రణయ్ కుమార్ మాదిగ కోరారు. పోచారం మున్సిపాలిటీ పరిధి అన్నోజిగూడ కెఎల్ మహేంద్ర కాలనీలో విహెచ్ పిఎస్ మేడ్చల్ నియోజకవర్గం ఇన్‌చార్జీ మొక్క ఉపేందర్ గౌడ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్య అతిధిగా ప్రణయ్ కుమార్ పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టో ప్రకారం పింఛన్లు పెంచుతామని చెప్పి 20 నెలలు గడుస్తున్నా వాటి ఊసేలేదని మండిపడ్డారు. ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ ఈ నెల 8న చేపట్టిన ఛలో మేడ్చల్ కలెక్టరేట్ మహా ధర్నా కార్యక్రమంలో ప్రతి ఒక్కరు తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు, మండల ఎంఆర్ పిఎస్ ఇన్‌చార్జీ ఏనుతుల నగేష్ మాదిగ, మండల అధ్యక్షుడు గుండె ఉపేందర్ మాదిగ, ప్రధాన కార్యదర్శి జమ్మిగారి గణేష్ మాదిగ, ఉపాధ్యక్షుడు ఆడెపు మహేందర్, నాయకులు ప్రేమ్, నరేష్, వికలాంగుల నాయకులు అంజి తదితరులు పాల్గొన్నాడు.

# వైభవంగా ఉపాధ్యాయ దినోత్సవం

### కీసర సెరినిటీ పాఠశాల ఉపాధ్యాయులను సన్మానించిన విద్యార్థులు



**కీసర,మేజర్ న్యూస్,(సెప్టెంబర్ 06):**
కీసర సెరినిటీ పాఠశాల నిర్వహించిన ఉపాధ్యాయ దినోత్సవం వైభవంగా జరిగింది. సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి ఉపాధ్యాయ దినోత్సవం పురస్కరించుకుని కీసర సెరినిటీ పాఠశాల శనివారం వేడుకను నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరెస్పాండెంట్ ఫాదర్ వరప్రసాద్ రావు మాట్లాడుతూ సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమైదన్నారు. ప్రతి ఒక్క విద్యార్థిని ఉన్నతంగా తీర్చిదిద్దేది ఉపాద్యాయుడు మాత్రమేనని అన్నారు. కార్యక్రమంలో భాగంగా పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయులను గౌరవంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ మదుసూదన్, అడ్మిస్టేషన ర్ పాస్టర్ కుమార్ మరియు ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.




# గణపతి నిమజ్జన కార్యక్రమంలో పాల్గొన్న పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి...



**దోమ, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 06):**
దోమ మండల పరిధిలోని బాస్ పల్లి గ్రామంలో గణపతి నవరాత్రుల ఉత్సవాల ముగింపు సందర్భంగా నిమజ్జన కార్యక్రమంలో పరిగి ఎమ్మెల్యే,డి.సి.సి అధ్యక్షులు డాక్టర్ టి.రామ్మోహన్ రెడ్డి,స్థానిక నాయకులతో కలిసి పాల్గొన్నారు.

ఈ సందర్భంగా గణనాథుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం గ్రామస్థులు ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి నీ ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అనంతయ్య, గ్రామపెద్దలు, నిమర్జన కమిటీ నిర్వాహకులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఉన్నత ఆశయాలను పెంపొందించుకొని చదవాలి..

- ప్రధానోపాధ్యాయుడు తుప్పలీ ఆనంద్ కుమార్



**వికారాబాద్ డెస్క్,మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 06) :**
విద్యార్థులు ఉన్నత ఆశయాలను పెంపొందించుకొని చదవాలని ప్రధానోపాధ్యాయుడు తుప్పలీ ఆనంద్ కుమార్ పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలోని చెల్లాపూర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాన ఉపాధ్యాయుడు ఆనంద్ కుమార్ మాట్లాడుతూ... విద్యార్థుల అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేసేది ఒక ఉపాధ్యాయుడు మాత్రమే అని చెప్పారు. అనంతరం విద్యార్థులకు ఏకరూప పద్ధతులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ సంతోష, ఉపాధ్యాయులు శ్రీనివాసులు, దస్తయ్య, స్కావెంజర్ బాలయ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

# భక్తి శ్రద్ధలతో కుంకుమార్చన

### ప్రత్యేక పూజలు చేసిన మాజీ కౌన్సిలర్ ఎద్దు లక్ష్మీ నగేష్ యాదవ్



**శామీర్‌పేట, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 06):**
మేడ్చల్ జిల్లా తూముకుంట మున్సిపాలిటీ పరిధిలోని ఎంఎం రెడ్డి కాలనీలో శుక్రవారం రాత్రి గణపతి పూజలతో పాటు పెద్ద ఎత్తున మహిళలతో కుంకుమార్చన కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతిరోజూ జరుగుతున్న విశేష గణపతి పూజలతో పాటు మహిళల కోరిక మేరకు ఈ ప్రత్యేక కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ ఎద్దు లక్ష్మీ నగేష్ యాదవ్ మాట్లాడుతూ –"ప్రతిరోజు జరుగుతున్న గణపతి పూజలు భక్తి వాతావరణాన్ని అలవరచుతున్నాయి. మహిళలు భక్తిశ్రద్ధలతో పాల్గొని గణనాథుడిని ఆరాధించడం ఆనందకర విషయం. సమాజంలో ఐక్యత, సౌభ్రాతృత్వం నెలకొనేలా గణపతి బాట చూపిస్తారు. ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు తరతరాలకు స్ఫూర్తిదాయకం" అని అన్నారు. తదనంతరం ఆమె ప్రత్యేక పూజలు నిర్వహించగా, కాలనీవాసులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తిశ్రద్ధలతో గణనాథుడిని ఆరాధించారు.

# మేడ్చల్‌లో ఘనంగా లంబోధరుడి నిమజ్జనం..



**మేడ్చల్, మేజర్ న్యూస్ – (సెప్టెంబర్ 6) :**
మేడ్చల్ పురపాలక సంఘం పరిధిలోని శాంతినగర్‌లో వినాయక చవితి నిమజ్జనోత్సవం భక్తి శ్రద్ధలతో శనివారం ఘనంగా జరిగింది. గణనాథుని ప్రతిష్టించిన భక్తులు తొమ్మిది రోజులపాటు పూజలు నిర్వహించి, విఘ్నేశ్వరుని కృపతో ఆయురారోగ్య సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ప్రార్థించారు. ఈ సందర్భంగా నిర్వహించిన లడ్డు వేలం పాటలో బొల్లిపల్లి సాయి తేజ రూ.1,35,000లకు లడ్డు దక్కించుకున్నారు. అనంతరం కమిటీ సభ్యులు ఆయనను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో చిన్నపిల్లలు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. వారిని బహుమతులతో సత్కరించారు. ఆ తరువాత నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో కాలనీవాసులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

ఈ వేడుకల్లో కమిటీ సభ్యులు నాయిని శ్రీనివాస్, విజయ్ కుమార్ వ్యాస్, సంజీవరావు, విష్ణువర్ధన్ రెడ్డి, నితిన్ అశోక్ కుమార్, టి.శ్రీనివాస్ గుప్తా, సురేందర్ గౌడ్, రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.